## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحْمَتِیْ وَسِعَتْ کُلَّ شَیْءٍ ؕ فَسَاَکْتُبُهَا لِلَّذِیْنَ یَتَّقُوْنَ وَیُؤْتُوْنَ الزَّکٰوةَ وَالَّذِیْنَ هُمْ بِاٰیٰتِنَا یُؤْمِنُوْنَ (اعراف:157)

**అనువాదం: నా అను(గహము (ప్రతి దానిని ఆవహించియున్నది. కనుక నేను దానిని (అను(గహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును. (ఆరాఫ్ : 157).**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)


**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **8**

సంచిక : **29**

వార్షిక చందా 600/-రూ॥

**20 జులై 2023 క్రీ, శ. 01 మొహర్రం 1445 హి,ఖ. 20 వఫా 1402 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

**దేవుని అను(గహము మరియు అతని వరముల ఆధారముగా ఆ ఇమాం మహ్దీని నేనే అని నేను నిస్సందేహముగా తెల్పుచున్నాను.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

నేటి కాలంలో ఇమాం మహ్దీగా అల్లాహ్ తాలా ఎవరిని ప్రకటించాడు, మరియు సాధారణ ముసల్మానులు, ఆరాధకులు, సత్య స్వప్నములు తిలకించువారు, సువార్త వాణులు పొందువారు ఈ కాలంలో ఎవరిని అనుసరించాలి. కావున దేవుని అను(గహము మరియు అతని వరముల ఆధారముగా ఆ ఇమాం మహ్దీని నేనే అని నేను నిస్సందే హముగా తెల్పుచున్నాను. అందుకు తగిన చిహ్నములు, అర్హతలను అల్లాహ్ తాలా నాలో ఏకం చేశాడు. ఈ శతాబ్దపు ప్రారంభములో అతడు నన్ను అవతరింపజేసెను. ఈ శతాబ్దపులోని 15 సంవత్సరాలు కూడ గడిచిపోయాయి. నేను అవతరించిన సమయంలో ఇస్లాం సిద్ధాంతాలన్ని భేదాభి(ప్రాయాలతో నిండిపోయాయి. ఏ సిద్ధాంతం కూడ విభేదించకుండ లేదు. అదే విధముగా మసీహ్ అలైహిస్సలాం అవతరణను గూర్చి తప్పుడు అభి(ప్రాయాలు వ్యాపించాయి. ఆ అభిమతంలో కూడ ఎన్ని భేదాభి(ప్రాయాలు ఏర్పడ్డాయనగా, కొందరు మసీహ్ సజీవంగా ఉన్నడని విశ్వసించగా, మరి కొందరు అతడు మరణించాడని విశ్వసించసాగిరి. కొందరు శరీరంతో అవతరించునని నమ్మకం పెంచుకోగా, మరి కొందరు (ప్రతి రూపంలో అవతరించెదరని నమ్మడం ప్రారంభించిరి. కొందరు వారిని తూర్పు దేశాలలో అవతరించెదరని ఎదురు చూస్తుండగా, మరి కొందరు మక్కాలో మరి కొందరు బైతుల్ ముఖద్దస్‌లో వారిని దింపుటకు (ప్రయత్నిం చసాగిరి. కొందరు ఇస్లాం సైన్యంతో అవతరించునని, మరి కొందరు భారతదేశంలో అవతరించునని ఎదురు చూడసాగిరి. ఈ వివిధ అభి(ప్రాయాలు, వివిధ అభిమతాలే సరైన తీర్మాణం చేయు ఒక న్యాయమూర్తిని కోరుకుంటున్నాయి. కావున ఆ న్యాయ మూర్తిని నేనే. నేను ఆధ్యాత్మిక పరంగా శిలువను ఖండించి, భేదాభి(ప్రాయాలను దూరం చేయుటకు పంపబడ్డాను.

**(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ 13, పుట 495)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అబూహురైరహ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి అప్పులో ఉన్న వ్యక్తి జనాజను తీసుకవచ్చినప్పుడు హుజూర్ (స) ఇతని అప్పు తీర్చుటకు ఏమైన సంపదను వదిలి వెళ్ళాడా? అని ప్రశ్నించేవారు. ఒకవేళ ప్రజలు అవును అని సమాధానం ఇచ్చినచో హుజూర్ (స) జనాజ నమాజ్ చదువించేవారు. లేనిచో ముసల్మానులతో మీరే మీ మిత్రుని జనాజను చదువించండి అని అనేవారు. అల్లాహ్ తాలా హుజూర్ (స) విజయాలను ప్రసాధించిన తరువాత హుజూర్ (స) ఇలా తెలిపారు. నేను ముసల్మానులకు వారి (బంధువుల కంటే చాలా దగ్గరి వాడిని. కావున విశ్వాసులలో ఎవరైన అప్పులో ఉండి మృతి చెందినచో ఆ అప్పును చెల్లించుట నా బాధ్యత అని తెలిపారు.

### అల్లాహ్ తాలా వారి వారసులలో తప్పకుండా ఏకేశ్వరున్ని ఆరాధించేవారిని , అతనికి మరేవరిని సాటిగా చేయనివారిని జన్మింపజేయును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన మత ప్రచారాలన్నింటిలో తఆఇఫ్ ప్రచారం మరవలేనిది. మక్కా నుండి 40 మైళ్ళ దూరంలో గల త ఆఇఫ్ పట్టణములో ఒక స్వతంత్రము పొందిన సేవకుడు జైద్ తో పాటు వెళ్లిరి. అక్కడ ఇతర గ్రామ పెద్దలతో పాటు, సఖీఫా వర్గానికి చెందిన ముగ్గురు కుల పెద్దలు కూడ గలరు. వారితో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి అమ్మమ్మ వైపు నుండి బంధుత్వం కూడ గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇస్లాం ధర్మ ప్రచారం చేసిరి. ఆ తరువాత మక్కాలోని ఖురైష్ వర్గీయుల వ్యతిరేకతను గూర్చి వివరించి సహాయమును కోరిరి. ఇది విన్న తరువాత వారిలో ఒక పెద్ద ఇలా అనెను. ‘‘ ఒకవేళ నిన్ను దేవుడే సందేశహరునిగా పంపినచో అతడు ఖాబా గృహ చాదర్‌ను చింపుతున్నాడా?, ” రెండవ వ్యక్తి ఇలా అనెను. “ సందేశహరునిగా పంపడానికి దేవునికి నీవు తప్ప మరెవ్వరు దొరకలేదా?,” మూడవ వ్యక్తి ఇట్లనెను. “ దేవుని సాక్షిగా చెప్పుతున్నాను. నేనునీతో మాట్లాడడానికి కూడ ఇష్టపడడం లేదు.” (ఇబ్నే హిషాం) ఆపై ఈ నగరం నుండి వెంటనే వెళ్లి పొమ్ము! అని హెచ్చరించిరి. కేవలం హెచ్చరించడమే కాకుండా కొందరు బానిసలను, తిరుగుబోతు కుర్రకారును వారి (స)ని దూషించుటకు, వారిని వెళ్ళగొట్టుటకు నియమించిరి. వారి అరుపులకు ఒక గుంపు ప్రోగుకాగా, వారు దారికి ఇరువైపుల నిలబడి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై రాళ్ళు రువ్వసాగిరి. హజ్రత్ జైద్ (ర) ఢాలులా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి వారి(స)ని రాళ్ళ దాడి నుండి కాపాడుటకు ప్రయత్నించిరి. కాని వారు ఒక్కరే ఎలా కాపాడగలరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మడిమెలు రక్తం కారడం ప్రారంభించాయి. వారి(స) బూట్లు రక్తంతో నిండిపోయినవి. హజ్రత్ జైద్ (ర) కూడ చాలా గాయాలు అయినాయి. వీరివురు మక్కాలోని ఇద్దరు నాయకులు ఉత్బా మరియు షోఅబా ల ద్రాక్ష తోటలో చేరునంత వరకు వారు వెంబడించిరి.

మొత్తానికి తఆఇఫ్ ప్రయాణం మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంతో బాధకర ధినముగా మారింది. హజ్రత్ ఆయిషా (ర) ఒకసారి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఒహద్ రోజు కన్న మిక్కిలి బాధాకరమైన రోజు ఏదైన ఉందా? అని ప్రశ్నించిరి. (ఒహద్ యుద్ధంలో వారి (స) రెండు దంతాలు విరిగిపోయాయి, వారి ముఖానికి గాయం కూడ అయింది). అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చిరి: ఆయిషా! నేను మీ జాతి ప్రజలతో చాలా బాధలను అనుభవించాను. కాన్ని అన్నింటికన్న ఎక్కువ బాధను తఆఇఫ్ నగర ప్రయాణ సమయంలో అనుభవి ంచాను. ఆ సమయంలో నేను దు:ఖముతో తల వంచుకొని నడుచుకుంటూ వచ్చాను. ఒక మబ్బు తెప్ప నాకు నీడనిస్తూ నా వెంట వచ్చింది. అప్పుడు పర్వతాల దేవదూతలు నన్ను పిలిచిరి. నాకు సలాం చేసిన తరువాత ఇలా అనిరి. నేను పర్వత దేవదూతను. నన్ను నీ దేవుడు నీ వైపు పంపెను. తద్వారా నీ ఆదేశానుసారం నేను నడుచుకొందును. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఈ రెండు పర్వత శ్రేణీల మధ్య ఉన్న ఆ లోయ ప్రజలపై ఈ పర్వతాలను పడవేయడం నీకు సమ్మేతమేనా?. అని ప్రశ్నించెను. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దు వద్దు అని అడ్డకొనిరి. అలా చేయకుము. అల్లాహ్ తాలా వారి వారసులలో తప్పకుండా ఏకేశ్వరున్ని ఆరాధించేవారిని , అతనికి మరేవరిని సాటిగా చేయనివారిని జన్మింపజేయుననే నమ్మకం నాకు గలదు. (బుఖారి)


ఈ సంచికలో ...........

1) 16 జూన్ 2023 నాటి జుమా ప్రసంగం ..........2 పేజిలో.

2) హుజూర్ అన్వర్ గారి జర్మని ప్రసంగంను ప్రశ్నొత్తరాల రూపంలో ......9వ పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

మక్కాకు చెందిన అవిశ్వాసులు యుద్ధం కోసం చేసుకునే ఏర్పాట్లను గూర్చి కొంత వరకు ప్రస్తావించడం జరిగింది. ఈ క్రమంలో ఇంకా వివరముగా ఈ రోజు ప్రస్తావించెదను.

అబూ జహల్ ఉమయ్య వద్దకు వచ్చి, నీవు మక్కాకు చెందిన నాయకులలో ఒకడివి. పైగా గౌరవ మర్యాదలు కల్గినవాడివి. ఒకవేళ నీవు యుద్ధానికి రాకపోవడాన్ని ప్రజలు చూసినచో ప్రజలు కూడ వెనకడుగు వేస్తారు. కావున నీవు మాతో తప్పకుండా బయలుదేరుము. అంతగా కావలసి వచ్చినచో ఒకటి రెండు రోజులు ప్రయాణించిన తరువాత తిరిగి రమ్ము అని అన్నాడు.

మక్కా నుండి బయలు దేరుటకు ముందు ఖురైషులు కాబా వద్దకు చేరుకొని ఈ విధముగా దుఆ చేశారు. " ఓ దైవమా! మా ఇరు వర్గాలలో ఏ వర్గం సత్యంపై నిలబడిందో, నీ దృష్టిలో చాలా గౌరవనీయముగా, గొప్పగా ఉన్నదో ఆ వర్గానికి నీవు సహాయంను అందించుము. రెండవ వర్గాన్ని నాశనం చేసి అవమానించుము." ఆ తరువాత ఖురైషుల సైన్యం ఎంతో గర్వంగా, పొగరుగా మక్కా నుండి బయలు దేరింది."

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను లెక్కించమని ఆదేశించారు. వారు లెక్కించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు 313 మంది అని తెలియజేశారు. అందుకు హుజూర్ (స) చాలా సంతోషించారు. ఆపై తాలూత్ మిత్రుల సంఖ్యతో సమానం అని అన్నారు.

ఈ యుద్ధంలో ముసల్మానుల వద్ద కేవలం 5 గుర్రాలు. కొందరి దృష్టిలో కేవలం 2 గుర్రాలు మాత్రమే ఉన్నాయి. ఒకటి హజ్రత్ మిఖ్దాద్ రజి వద్ద మరొకటి హజ్రత్ జుబైర్ రజి వద్ద. హజ్రత్ అలీ రజి ఉల్లేఖనం ప్రకారం బదర్ యుద్ధంలో హజ్రత్ మిఖ్దాద్ రజి కాకుండా మరెవరు కూడ గుర్రంపై స్వారి చేయలేదు. మొత్తానికి వివిధ కథనాల ప్రకారం గుర్రాల సంఖ్య అధికముగా 5గా పేర్కొనడం జరిగింది. ముసల్మానుల వద్ద 60 కవచాలున్నాయి. 70 నుండి 80 వరకు ఒంటెలు. వాటిపై వంతుల వారిగా అనుచరులు ప్రయాణం చేసేవారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానుల పతాకమును హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజికు అప్పగించారు. ఇది తెల్లటి రంగులో గలదు. ఆ పతాకమే గాకుండా రెండు నల్ల రంగులో కూడ పతాకాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఒకటి హజ్రత్ అలీ రజి వద్ద ఉన్నది. ఆ పతాకం పేరు అఖాబ్. ఆ పతాకమును హుజూర్ (స) హజ్రత్ ఆయిషా రజి గారి చున్నితో రూపొందించారు. రెండవ పతాకము అన్సారి అనుచరుడి వద్ద ఉండెను.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. ఒకరిది ప్రత్యక్ష జనాజ. వారి పేరు గౌ॥ షేక్ గులాం రహ్మనీ యు.కే గారిది. కొన్ని రోజుల క్రితం 92 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. షేక్ గులాం రహ్మని గారు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ షేక్ గులాం జీలాని అమృతసర్ గారి కుమారులు.

రెండవది పరోక్ష జనాజ: పరోక్ష జనాజాలలో మొదటి తాహిర్ అగ్ ముహమ్మద్ గారిది. వీరు మహ్ది ఆబాద్ డోరి, బుకీనాఫాసూకు చెందినవారు. కొన్ని రోజుల క్రితం వీరు 44 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 జూన్ 2023, (16 ఎహసాన్ 2023) మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్ యు.కేలో చేసిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

మక్కాకు చెందిన అవిశ్వాసులు యుద్ధం కోసం చేసుకునే ఏర్పాట్లను గూర్చి కొంత వరకు ప్రస్తావించడం జరిగింది. ఈ క్రమంలో ఇంకా వివరముగా ఈ రోజు ప్రస్తావించెదను. ఒక వ్యక్తి ఉమయ్య బిన్ ఖలఫ్ మరొక వ్యక్తి అబూ లహబ్ వీరు ఇద్దరు యుద్ధంలో పాల్గొనడానికి కొంచం వెనుకా ముందు ఆడుతున్నారు. ఇందుకు గల కారణాలను ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఈ యుద్ధం కోసం ఖురైష్ నాయకులు ప్రతి ఒక్కరిని తీసుకపోవడానికి ప్రయత్నిస్తున్నారు. కాని ఉమయ్య బిన్ ఖలఫ్ మాత్రం యుద్ధంలో పాల్గొనడానికి వెనుకాడుచున్నాడు.

మక్కాకు చెందిన ఒక నాయకుడు ఉఖ్బా విన్ అబూ ముఅయిత్ ఉమయ్య వద్దకు వచ్చాడు. అతని వద్ద అగరుబత్తులు మరియు ఊదువంటివి పెట్టి అతనితో ఇలా అన్నాడు. ఓ అబూ అలీ! నీవు కూడ మహిళల వలే సువాసన పరిమళాలను వేసుకో. ఎందుకనగా నీవు కూడ మహిళవే కదా. నీకు యుద్ధంతో పని ఏమి ఉన్నది?.

(సులూలుల్ హుదా వ ర్రిషాద్, భాగం 4, పుట 22, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 1993)

మరొక కథనము ప్రకారం అబూ జహల్ ఉమయ్య వద్దకు వచ్చి, నీవు మక్కాకు చెందిన నాయకులలో ఒకడివి. పైగా గౌరవ మర్యాదలు కల్గినవాడివి. ఒకవేళ నీవు యుద్ధానికి రాకపోవడాన్ని ప్రజలు చూసినచో ప్రజలు కూడ వెనకడుగు వేస్తారు. కావున నీవు మాతో తప్పకుండా బయలుదేరుము. అంతగా కావలసి వచ్చినచో ఒకటి రెండు రోజులు ప్రయాణించిన తరువాత తిరిగి రమ్ము అని అన్నాడు. నిజానికి ఉమయ్య యుద్ధంలో పాల్గొనలేక పోవడానికి గల ముఖ్య కారణం అతని మరణంను గూర్చి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేశారు. ఆ విషయం అతనికి ఎలాగో తెలిసిపోయింది. ఈ క్రమంలో బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ఉమ్రా చేయడానికి వెళ్ళారు. ఆ క్రమంలో వారు ఉమయ్య బిన్ ఖలఫ్ ఇంట్లో బస చేశారు. వారిది పాత అనుబంధం. ఉమయ్య కూడ సిరియా వైపు వెళ్ళుతున్నప్పుడు మదీనాకు వెళ్ళి అక్కడ సఅద్ రజి ఇంట్లో బస చేసేవాడు. ఉమ్రా చేయడానికి వచ్చిన హజ్రత్ సఅద్ రజితో ఉమయ్య ప్రస్తుతానికి నీవు ఇక్కడే విశ్రాంతి తీసుకో. మధ్యాహ్నా సమయంలో ప్రజలు ఎవరి ఇళ్ళలో వారు ఉన్నప్పుడు నీవు వెళ్ళి ప్రదక్షణలు చేసుకోని రా! అని అన్నాడు. ముసల్మానుల పట్ల ఉన్న వ్యతిరేకత వలన ఇలాంటి జాగ్రతలను తీసుకున్నాడు. మధ్యాహ్నం కాగానే హజ్రత్ సఅద్ రజి ప్రదక్షణల కోసం బయలు దేరినారు. అక్కడికు చేరుకోని ప్రదక్షణలు చేస్తున్న సమయంలో అక్కడ వారికి అబూజహల్ కనిపించాడు. అతడు ఈ కాబా చుట్టు ప్రదక్షణలు చేయువారు ఎవరు? అని ప్రశ్నించాడు. అందుకు హజ్రత్ సఅద్ రజి నేను సఅద్ను అని సమాధానం ఇచ్చారు. అబూ జహల్ వారితో నీవు ఖాన కాబా

ప్రదక్షణలు ఇంత ప్రశాంతంగా చేస్తున్నావా?. నిజానికి నీవు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి మిత్రులకు అభయాన్ని కల్పించారు కదా అని అన్నాడు. హజ్రత్ సఅద్ రజి అవును అని సమధానం ఇచ్చారు. అప్పుడు ఇరువురు పరస్పరం దూషించుకోసాగారు. అనగా అబూజహల్ వారితో నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అభయాన్ని క ల్పించినప్పుడు నీవు ఎలా ప్రదక్షణలు చేయడానికి వచ్చావు అని చాలెంజ్ చేశాడు. అందుకు సఅద్‌రజి అవును నేను అభయాన్ని కల్పించాను. ఆపై ప్రదక్షణలు కూడ చేస్తాను అని సమాధానం ఇచ్చారు. అలా ఇరువురు పరస్పరం దూషించుకున్నారు. ఉమయ్య హజ్రత్ సఅద్ రజితో ఇలా అన్నాడు. ఓ సఅద్! అబుల్ హకం, ఇది అబూ జహల్ కు ఉన్నటు వంటి బిరుదు. తో నీవు గట్టిగా మాట్లాడకుము. ఎందుకనగా అతడు ఈ మక్కా వాసుల నాయకుడు. అప్పుడు హజ్రత్ సఅద్ రజి దేవుని ప్రమాణం! ఒకవేళ నీవు నన్ను ఖాన కాబా ప్రదక్షణలు చేయకుండా అడ్డుకున్నచో మీరు మదీనా నుండి సిరియాకు వ్యాపారం కోసం వెళ్ళు క్రమంలో నేను ఇంతకంటే ఎక్కువ కఠినముగా మిమ్ములను అడ్డుకునే ప్రయత్నం చేస్తాను అని అన్నారు. అనగా సిరియాకు వెళ్ళే మార్గాన్ని మూసివేస్తాము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా తెలిపారు. ఉమయ్య హజ్రత్ సఅద్‌తో నీవు గట్టి గట్టిగా మాట్లాడకుము అని అడ్డుకుంటూనే ఉన్నాడు. హజ్రత్ సఅద్ రజి కోపంతో ఉమయ్యను నీవు నన్ను అడ్డుకోకుము. నీవు అనవసరముగా అతని పక్షంలో మాట్లాడకుము. అనగా అబూ జహల్ పక్షంలో నిలబడకుము.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. అతడే నీ మరణానికి కారణమగును అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను అని అన్నారు. అనగా నీ మరణాన్ని గూర్చి భవిష్యవాణి చేయడమైనది. మరొక కథనములో ఈ విధముగా గలదు. వారు అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు నిన్ను హతమార్చుతారు. అందుకు ఉమయ్య నన్నేనా? అని అడిగాడు. అందుకు హజ్రత్ సఅద్ రజి అవును నిన్నే అని సమాధానం ఇచ్చారు. అందుకు ఉమయ్య మక్కాలోనా? అని ప్రశ్నించాడు. అప్పుడు హజ్రత్ సఅద్ రజి ఎక్కడ అనే విషయం నాకు తెలియదు. అని సమాధానం ఇచ్చారు. ఇది విని ఉమయ్య దేవుని ప్రమాణం! ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఏ విషయమైన తెల్పినచో అది నెరవేరకుండా ఉండదు అని అన్నాడు. ఆపై ఇంటికి వెళ్ళి తన భార్యతో నా మదీనా సోదరుడు నాతో ఏమి అన్నాడో నీకు తెలుసా? అని అడిగాడు. అందుకు అతని భార్య ఏమన్నాడు? అని అడిగింది. అప్పుడు ఉమయ్య నా సోదరుడు వారు నన్ను హతమార్చుతారు అని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నాడట. అందుకు అతని భార్య కూడ దేవుని ప్రమాణం! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడు అసత్యమాడడు అని పలికింది. అలా ఆ భవిష్యవాణి వలన ఉమయ్యకు భయం పుట్టింది. అందుకే ముసల్మానులతో యుద్ధానికి వెళ్ళడానికి వెనుకడుగు వేశాడు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా అన్నారు. ఎప్పుడైతే ఉమయ్య బదర్ వైపు బయలు దేరుటకు సిద్ధమైనాడో, ఎప్పుడైతే అతని సహాయం కోసం వ్యక్తుల వచ్చారో అప్పుడు ఉమయ్య భార్య అతనితో నీవు నీ యస్రబ్ సోదరుడు నీతో చెప్పిన విషయాన్ని మర్చిపోయావా?. అప్పుడు మరల అతడు యుద్ధానికి వెళ్ళకుండా వెనుకాడ సాగాడు. కాని అబూ జహల్ వచ్చి నీవు ఈ నగరానికి చెందిన నాయకులలో ఒకడివి. కనీసం ఒకటి రెండు రోజుల కోసమైన నీవు మాతో బయలు దేరుము అని పట్టు బట్టినాడు. అలా అతడు వారితో కలిసి ఒకటి రెండు రోజుల కోసం బయలు దేరినాడు. మొత్తానికి అల్లాహ్ తాలా అతనిని హతమార్చునట్లు చేశాడు.

(సహి బుఖారి కితాబుల్ మనాకిబ్, బాబ్ ఇలామాతు న్నబ్బువ్వతు ఫిల్ ఇస్లామ్, హదీస్ 3632) (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ జికరున్నబి (స) మన్ యఖ్తులు బిబదరి హదీస్ 3950)

కొంత మంది జీవిత చరిత్ర రచనదారులు ఇక్కడ లేవనెత్తిన విషయమేమనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని హత్య చేస్తాము అని అన్నారు. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని హత్య చేయలేదు కదా? అని ప్రశ్నిస్తారు. అందుకు సమాధానం ఏమిటనగా, ఇక్కడ ఆ వాక్యానికి అర్థమేమనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని మరణానికి కారణమవుతారు. అంతేగాని నిజానికి చూసినచో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం ఉమయ్య బిన్ ఖలఫ్ సోదరుడైన ఉబై బిన్ ఖలఫ్ ఒక్కడిని కాకుండా మరెవరిని కూడ హతమార్చలేదు. అతనిని కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో హతమార్చినారు. మరల వివరణ ఇచ్చువారే ఇలా తెలిపారు. హజ్రత్ సఅద్ రజి ఉమయ్యతో ఇలా అన్నాడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు నిన్ను హతమార్చుతారు. పైన పేర్కొన్నట్లుగా. కథనములో మరల ఇలా కూడ పొందుపర్చడం జరిగింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రులు హతమార్చెదరు.

(ఘుజ్వాతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం తాలీఫ్ అల్లామా అలీ బిన్ బుర్హానొద్దీన్ హుబ్లి అనువాదం పుట 70, పుట దారుల్ ఇషాఅత్ కరాచి 2001) మొత్తానికి అతడు మరణించాడు. కావున అతనిని ఎవరు చంపారు? అనే విషయంపై చర్చించ వలసిన అవసరమే లేదు. భవిష్యవాణి పూర్తి గావించబడింది.

అదే విధముగా అబూలహబ్ కూడ యుద్ధంలో పాల్గొనడానికి వెనుకడుగు వేశాడు. అతడు తనకు బదులుగా మరొకరిని యుద్ధానికి పంపాడు. స్వయముగా యుద్ధంలో పాల్గొనలేదు. అతడు యుద్ధానికి వెళ్ళకపోవడానికి ఆతిక బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్ గారి కలయే కారణం. అతడు ఆతిక కలను గూర్చి " ఆతిక కల ఎంత గొప్పదనగా ఒక వస్తువును చేతితో పట్టుకున్నంత" అని చెప్పేవాడు. అనగా అంత ఖచ్చితముగా ఉంటుంది.

(సబీలుల్ హుదా వ రిషాద్, భాగం 4, పుట 21 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1993)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఈ ఘటనను గూర్చి వివరిస్తూ ఇలా తెలిపారు. " కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే" ఈ యుద్ధంలో " పాల్గొనకుండా వెనకడుగు వేశాడు. వారిలో ఒకరు అబూ లహబ్ మరొకరు ఉమయ్య బిన్ ఖలఫ్ కాని వారు వెనకడుగు వేయడానికి వారికి ముసల్మానుల పట్ల ఉన్న సానుభూతి ఏ మాత్రం కారణం కాదు. నిజానికి అబూ లహబ్ తన సోదరి అయిన ఆతిక బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్ కలను విని భయపడ్డాడు. ఆతిక జమ్‌జమ్ రావడానికి కేవలం మూడు రోజుల ముందు ఖురైష్‌ల వినాశనంను గూర్చి ఆ కలను చూశారు. మరోవైపు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమయ్య మరణంను గూర్చి చేసిన భవిష్యవాణి వలన భయభ్రాంతులకు గురైనాడు. ఆ భవిష్యవాణిని గూర్చి సఅద్ బిన్ ముఆజ్ రజి ద్వారా మక్కావారికి తెలిసింది. కాని ఇద్దరు నాయకులు యుద్ధానికి వెళ్ళకుండా ఉన్నచో ఇతర సాధారణ ప్రజానికంపై చెడు ప్రభావం పడుతుంది కావున ఇతర నాయకులు వారిలో పౌరుషాన్ని, ఆవేశాన్ని నింపి చివరికి ఇద్దరు నాయకులను యుద్ధంలో పాల్గొనునట్లు చేశారు. అనగా ఉమయ్య స్వయముగా సిద్ధమైనాడు. అబూ లహబ్ మరొక వ్యక్తికి చాలా పెద్ద మొత్తంలో నగదు ఇచ్చి తనకు బదులుగా యుద్ధానికి పంపాడు. అలా 3 రోజుల ఏర్పాట్ల తరువాత 1000 మంది వీరులు కల్గిన సైన్యం మక్కా నుండి బయలు దేరింది. ఈ సైన్యం మక్కాలో ఉండగానే కొంత మంది ఖురైష్ నాయకులకు మరొక ఆలోచన వచ్చింది. అదేమనగా బనూ కనానకు చెందిన ఉపశాఖ అయినా బనూ బకర్ తెగవారితో మక్కావారి సంబంధాలు సరిగా లేవు. కావున వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వారు లేని సమయంలో ఎక్కడ మక్కాపై దాడి చేస్తారో అని భయభ్రాంతులకు గురి అయ్యారు. ఈ ఆలోచన రావడంతోనే కొంత నాయకుల శరీరం భయంతో ఝలకరించింది. కాని బనూ కనానకు చెందిన ఒక నాయకుడు సురాఖ బిన్ మాలిక్ బిన్ జఅషం ఆ సమయంలో మక్కాలోనే ఉన్నాడు కావున వారికి మేము మక్కాపై ఎట్టి పరిస్థితులలో దాడి చేయము అని మాట ఇవ్వడం జరిగింది. అంతేగాకా స్వయముగా సురాఖకు కూడ ముసల్మాను పట్ల తీవ్ర శత్రుత్వం ఉండేది. అందువలన అతడు కూడ ఖురైష్‌లకు సహాయం అందించుటకు బదర్ మైదానం వరకు చేరుకున్నాడు. కాని అక్కడికి చేరుకున్న తరువాత ముసల్మానులను చూడగానే అతడు భయభ్రాంతులకు గురైనాడు. కావున యుద్ధం ప్రారంభం కాకముందే అతడు తన మిత్రులను వదిలి పారిపోయి వచ్చాడు. ....

మక్కా నుండి బయలు దేరుటకు ముందు ఖురైష్‌లు కాబా వద్దకు చేరుకొని ఈ విధముగా దుఆ చేశారు. " ఓ దైవమా! మా ఇరు వర్గాలలో ఏ వర్గం సత్యంపై నిలబడిందో, నీ దృష్టిలో చాలా గౌరవనీయముగా, గొప్పగా ఉన్నదో ఆ వర్గానికి నీవు సహాయంను అందించుము. రెండవ వర్గాన్ని నాశనం చేసి అవమానించుము."

ఆ తరువాత ఖురైష్‌ల సైన్యం ఎంతో గర్వంగా, పొగరుగా మక్కా నుండి బయలు దేరింది."

(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు పుట 350-351) తమ వినాశనానికి తామే స్వయముగా దుఆలు చేసుకున్నారు.

ప్రారంభములో ఖురైష్‌ల సైన్యంలో 1300ల మంది ఉన్నారు.

(అర్రహీఖుల్ మఖ్తూమ్, పుట 281, మక్తబతుల్ సలఫియతు లాహోర్ 2000)

మరొక ఆధారం ఈ విధముగా గలదు. బనూ జొహర మరియు బనూ అద్ది తెగలకు చెంఇన వారు కూడ మార్గమధ్యలోనే సైన్యం నుండి వేరుగా వెళ్ళిపోయారు. ఇలా ఖురైష్‌ల సైన్యం 950 మంది మరొక కథనము ప్రకారం 1000 మందితో కూడి యున్నది. ఆ తరువాత వారి వద్ద 100 మరికొందరి ప్రకారం 200ల గుర్రాలు, 700ల ఒంటెలు, 600 కవచాలు ఉన్నాయి. ఇవియే గాకుండ ఇతర యుద్ధ సామాగ్రి కూడ ఉన్నది. ఉదాహరణకు భర్చీలు, ఖడ్గాలు,

విల్లులు, బాణాలు వంటివి చాలా పెద్ద మొత్తంలోనే ఉన్నాయి.

(సేకరణ: సీరతున్నబవియ్యతు లి ఇబ్నే కసీర్ పుట 248-249, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005) (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజిఎం.ఏ పుట 352).

ఖురైష్ నాయకుల మరణాన్ని గూర్చి జుహైమ్ బిన్ స్వలత్ ఒక కలను చూశాడు. ఇలాంటి మరొక ఘటన కూడ గలదు. ఖురైష్‌లు మక్కా నుండి బయలు దేరి, జుహఫా ప్రాంతానికి చేరుకున్నారు. జుహఫా మక్కా నుండి మదీనాకు వెళ్ళు దారిలో సుమారు 82 మైళ్ళ దూరంలో ఉన్నది. ఆ సమయంలో జుహైమ్ బిన్ స్వలత్ ప్రజలతో నేను ఒక కలను చూశాను. ఆ కలలో ఒక వ్యక్తి గుర్రంపై వచ్చాడు. అతనితో పాటు ఒక ఒంటె కూడ ఉన్నది. ఆ వ్యక్తి " ఉత్బా బిన్ రబిఅ మరణించాడు, షుహైబ బిన్ రబిఅ మరణించాడు, అబూల్ హకమ్ బిన్ హష్షామ్ అనగా అబూ జహల్ మరణించాడు, ఉమయ్య బిన్ ఖ లఫ్ మరణించాడు. అదే విధముగా తరువాత బదర్ లో మరణించిన వారిని గూర్చి కూడ ఒక్కొరి పేర్లను ఉచ్చరిస్తూ ఫలాన ఫలాన నాయకులు మరణించారు అని తెల్పుచున్నాడు. ఆ తరువాత ఆ వ్యక్తి తన ఒంటె మెడపై ఒక భర్చిని విసిరి దానిని మన సైన్యంలో వదిలి పెట్టాడు. ఫలితముగా ఆ ఒంటె రక్తం మన సైన్యంలోని ప్రతి ఒక్క గుడారానికి అంటుకుంది. ఈ కలను అబూజహల్ విని హేళన చేస్తూ కోపంతో బనూ ముత్తలిబ్‌లో మరొక ప్రవక్త జన్మించాడు. రెపు మనం యుద్ధం చేసినచో ఎవరు మరణిస్తారో అనే విషయం చాలా స్పష్టముగా తెలుస్తుంది అని అన్నాడు.

(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 422-423, జికర్ రోయాయ ఆతిక బిన్త్అబ్దుల్ ముత్తలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

నేను గత జుమా ప్రసంగంలో ముందుగానే ఈ విషయాన్ని తెలిపాను. మొత్తానికి అబూసుఫ్యాన్‌కు నమ్మకం కలుగగానే అతడు తన బృందాన్ని జాగ్రతగా ముందుకు తీసుకవెళ్ళసాగాడు. ఆపై మీరు కేవలం మీ బృందాన్ని మరియు మీ సంపదను కాపాడుకోవడానికి మాత్రమే రండి అని సందేశాన్ని పంపించాడు. ఆ తరువాత దేవుడు మమ్ములను కాపాడినాడు. కావున మీరు కూడ వెనుదిరిగి రండి కబురు పంపాడు. కాని అబూసుఫ్యాన్ సందేశాన్ని విన్న తరువాత అబూ జహల్ " దేవుని ప్రమాణం! మేము బదర్ ప్రాంతానికి చేరుకోకుండా అస్సలు వెనుదిరిగి వెళ్ళము." అని పలికాడు.

బదర్ అరబ్బుల జాతర ప్రాంతాలలో ఒక జాతర ప్రాంతం. అక్కడ ప్రతి సంవత్సరం అక్కడ జాతరను నిర్వహిస్తుంటారు.

అతడు మరల ఇలా పలికాడు. మేము అక్కడ 3 రోజులు బస చేస్తాము. ఒంటెలను కోసుకుంటాము. భోజనాలు వండుకుంటాము. మధ్యం సేవిస్తాము. మా చెలికత్తేలు మా ముందు పాటలు పాడుతారు. నాట్యాలు చేస్తారు.అరబ్ మొత్తం మా గురించి, మా ప్రయాణంను గూర్చి, మా సైన్యంను గూర్చి వినప్పుడు గొప్పగా చెప్పుకుంటుంది. భయపడుతుంది. కావున ఇలాగే ముందుకు వెళ్ళుదాం . (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 423, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)

ఒక భయాన్ని కల్గించుటకు అతడు మేము తప్పకుండా అక్కడికి వెళుతాము అని పట్టుబట్టాడు. వారికి తోడుగా బనూ జోహ్ర తెగవారు కూడ ఉన్నారు. ఈ విషయంను గూర్చి ఈ విధముగా గలదు. అతడు తిరిగి రావాలని నిశ్చయించుకున్నాడు. అబూ సుఫ్యాన్‌కు ఈ విషయం తెలియగానే బనూ జోహ్ర మిత్ర పక్షకులై అఖనస్ బిన్ షరీఖ్ ఇలా అన్నాడు. ఓ బనూ జొహర తెగవారలారా! అల్లాహ్ తాలా మీ సంపదను కాపాడినాడు, మీ తోటి వారైన మఖ్రమా బిన్ నౌఫిల్‌ను కాపాడినాడు. ఇతడు అబూ సుఫ్యాన్ వ్యాపార బృందంలో ఉన్నాడు. మీరు మఖ్రమా బిన్ నౌఫిల్‌ను కాపాడుకోవడం కోసం, మీ సంపదను కాపాడుకోవడం కోసం మీరు మీ ఇళ్ళ నుండి బయటికి వచ్చారు. మీరు నన్ను పిరికి వాడని అనుకోండి. ప్రజలు ఇతడు పిరికి వాడు యుద్ధానికి భయపడి వచ్చాడు అని అంటారు కదా!. ప్రజలు నన్ను అనుకోని. కాని మీరు మాత్రం తిరుగు ప్రయాణం మొదలు పెట్టండి. ఎందుకనగా నష్టం వాటిల్లనప్పుడు ముందుకు వెళ్ళవలసిన అవసరం ఏమున్నది?. మీరు అబూ జహల్ మాటలకు పడిపోకండి. అని చెప్పగా వారు వెనుదిరిగి వెళ్ళిపోయారు. బనూ జోహ్ర తెగ వారిలో ఏ ఒక్కరు కూడ యుద్ధంలో పాల్గొనలేదు. అదే విధముగా బనూ అద్ది బిన్ కఅబ్ తెగ వారి నుండి కూడ ఏ ఒక్కరు యుద్ధంలో పాల్గొనలేదు. అందరు తిరిగి వచ్చారు. కాని ఖురైష్ సైన్యం మాత్రం ముందుకు వెళ్ళిపోయింది.

హజ్రత్ అబూ తాలిబ్ కుమారుడు తాలిబ్ కూడ ఆ సైన్యం లో ఉన్నాడు.

ఖురైష్‌కు చెందిన కొందరు వ్యక్తులతో వారు సంభాషించుకున్నారు. ఖురైష్‌లు అవహేళన చేస్తూ ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఓ బనీ హాషిం! నీవు మాతో వచ్చిన విషయం మాకు తెలుసు. కాని మీ ప్రేమాభిమానాలు మాత్రం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే ఉన్నాయి. ఈ మాట వినగానే తాలిబ్ తన మిత్రులతో కలిసి మక్కాకు తిరిగి వచ్చాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. తాలిబ్ బిన్ అబూ తాలిబ్ బలవంతముగా అన్యారాధులతో కలిసి బదర్ మైదానం వరకు వెళ్ళాడు. కాని ఖైదీలలో వారిని గూర్చి పేరు లేదు, మరణించిన వారిలో వారి పేరు లేదు. చివరికి ఇంటికి కూడ తిరిగి వెళ్ళలేదు.

(తారీఖే తిబ్రి, అనువాదం సంపుటి 2, పుట 137 నఫీస్ అకాడమీ కరాచి.) ఇది తిబ్రీకి చెందిన ఆధారం.

మొత్తానికి మిగిలిన సైన్యం అనగా 1300ల నుండి తగ్గిపోయి సుమారు 1000 మందికిచేరుకున్నది. ఆ సైన్యం తన ప్రయాణంను ముందుకు కొనసాగించింది. చివరికి వారు బదర్ మైదానం వరకు చేరుకోని సమీపంలో ఉన్నటు వంటి ఒక మట్టి దిబ్బ వెనకాల గుడారాలను వేసుకున్నది.

(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 423, జికర్ రోఅయ ఆతిక బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరడం మరియు ముసల్మానుల సైన్య సంఖ్యను గూర్చి ఈ విధముగా లిఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రమజాన్ మాసపు 12వ తేది, హిజ్రి 2వ సంవత్సరం మదీనా నుండి బయలు దేరినారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట 300లకు పైబడిన అనుచరులు ఉన్నారు. వారిలో 74 మంది ముహాజిర్లు మిగిలిన వారందరు అన్సారులు. అన్సారులు పాల్గొన్న మొట్ట మొదటి యుద్ధం ఇది. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఉండమని ఆదేశించారు. ఎందుకనగా వారి శ్రీమతి హజ్రత్ రుఖియా బిన్త్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యముతో ఉన్నారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉస్మాన్ రజి కూడ అనారోగ్యముగా ఉన్నారు. కాని ఎక్కువ ప్రాచుర్యం పొందిన కథనము ప్రకారం మాత్రము వారి రజి శ్రీమతియే అనారోగ్యముగా ఉన్నట్లు గలదు. మొత్తానికి మరికొన్ని కథనాల ప్రకారం ముసల్మానుల సంఖ్య 313గా పేర్కొనడం జరుగుతుంది.

సహి బుఖారిలో ఇలా ఒక కథనము ఇలా గలదు. హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు బదర్‌పాల్గొన్న అనుచరులు నాతో ఇలా అన్నారు. వారి సంఖ్య తాలూత్ నదిని దాటుతున్న సమయంలో ఉన్న మిత్రుల సంఖ్యతో సమానం. అనగా 310కి పైబడి. హజ్రత్ బరాఅ ఇలా తెలిపారు. దేవుని ప్రమాణం! తాలూత్ తో పాటు నదిని కేవలం విశ్వాసులుమాత్రమే దాటినారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 8, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ అద్దతు అస్‌హాబు బదర్ హదీస్ 3957) (ఘజ్వాతున్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం అల్లామా బుర్హాన్ హల్బి అనువాదం, పుట 72 ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2001)

మరొక కథనములో ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను లెక్కించమని ఆదేశించారు. వారు లెక్కించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు 313 మంది అని తెలియజేశారు. అందుకు హుజూర్ (స) చాలా సంతోషించారు. ఆపై తాలూత్ మిత్రుల సంఖ్యతో సమానం అని అన్నారు.

(సబీలుల్ హుదా వర్రిషాద్ భాగం 4, పుట 25 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి బదర్ యుద్ధంలో పాల్గొన్న ముసల్మానుల సంఖ్యను గూర్చి ఇలా తెలిపారు. బదర్ యుద్ధం కోసం 313 మంది అనుచరులు బయలు దేరడాన్ని మనం చూస్తున్నాము. ఒకవేళ వారు 313కు బదులుగా 6 లేదా 7 వందల సంఖ్యలో అనుచరులు బయలు దేరినచో అనగా మదీనాలో ఉన్నటు వంటి అనుచరులు కూడ పాల్గొన్నచో యుద్ధం చాలా సులువుగా ఉండేది. కాని అల్లాహ్ తాలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ యుద్ధంను గూర్చి తెలిపాడు. కాని ఈ యుద్ధంను గూర్చిఎవరికి తెలియకుండా జాగ్రత పడుమని కూడ ఆదేశించాడు. ఇందుకు కారణం అల్లాహ్ తాలా గత భవిష్యవాణులను పూర్తి చేయాలని నిశ్చయించుకున్నాడు.

ఉదా॥ అనుచరులు సంఖ్య 313. బైబిల్‌లో ఉన్న భవిష్యవాణి ప్రకారం జిద్ఔన్‌తో జరిగినట్లుగానే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) అనుచరులతో జరుగవలసి ఉన్నదని భవిష్యవాణి గలదు. అనగా జిద్ఔన్ ప్రవక్త తన శత్రువులతో పోరాడినప్పుడు వారి సంఖ్య 313 ఉండెను. కావున ఒకవేళ మనం యుద్ధం చేయడానికి మదీనా నుండి బయలు దేరుతున్నాము అని అనుచరులకు తెలిసినచో అనుచరులందరు యుద్దానికి బయలుదేరి

వచ్చేవారు. వారి సంఖ్య 313కు పైబడి చేరుకునేది. ఈ రహస్యం దృష్ట్యా అల్లాహ్ తాలా ఈ విషయాన్ని గోప్యముగా ఉంచమని ఆదేశించాడు. త ద్వారా అనుచరుల సంఖ్య 313కు మించకుండా ఉండును. ఎందుకనగా 313 మంది అనుచరులు వెళ్ళడం భవిష్యవాణిని పూర్తి చేయడమవుతుంది. అందుకే తప్పని పరిస్థితులలో ఈ యుద్ధ విషయంను గూర్చి గోప్యముగానే ఉంచవలసి వచ్చింది. యుద్ధ మైదానంలోకి చేరుకున్న తరువాత అనుచరులకు మీరు ఖురైష్‌లతో యుద్ధం చేయవలసి ఉన్నదని తెలిపారు. "

(ఏక్ ఆయత్‌కి పుర్ మాఆరూఫ్ తఫ్సీర్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 619)

ఒక మహిళ ఉమ్మే వరఖా బిన్త్ నౌఫిల్ గారి జిహాద్ ఉత్సాహంను గూర్చి ఇలా పొందుపర్చడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ వైపు బయలు దేరుచుండగా హజ్రత్ ఉమ్మే వరఖా రజి హుజూర్ (స)తో ఇలా విన్నవించుకున్నది. ఓ అల్లాహ్ ప్రవక్త! (స) యుద్ధంలో పాల్గొనుటకు నాకు కూడ అనుమతిని ఇవ్వండి. నేను మీతో పాటు వచ్చి గాయపడినవారికి చికిత్స చేస్తాను. బహుశా అల్లాహ్ తాలా నాకు కూడ వీరమరణాన్ని ప్రసాదించవచ్చును. అందుకు హుజూర్ (స) నీవు మీ ఇంట్లోనే ఉండుము. అల్లాహ్ తాలా నీకు వీరమరణాన్ని ప్రసాదించును అని తెలిపారు. ఆ అనుచరురాలు ఖుర్‌ఆన్‌ను పారాయణం చేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పలకరించేవారు. హుజూ౹ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అనుచరురాలికి షహీదా అని నామకరణం చేశారు. కావున సాధారణ ముసల్మానులు కూడ వారిని షహీదా అని అనే పిలిచేవారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో హజ్రత్ ఉమ్మే వరఖా రజిను వారి ఒక సేవకుడు, సేవకురాలు ఇద్దరు కలిసి దుప్పటిలో చుట్టి ఊపిరి ఆడకుండా చేశారు. ఫలితముగా వారు మృతి చెందారు. ఆ బానిస మరియు బానిసరాలుని గూర్చి నా మరణం తరువాత వారు స్వతంత్రులు అవుతారు అని వారు రజి వసియ్యత్ చేసి ఉన్నారు. హంతకులకు హజ్రత్ ఉమర్ రజి ఆదేశాను సారం ఉరిశిక్ష విధించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజాన్నే పలికేవారు. నాతో కలిసి షహీదాను పలకరించుటకు రమ్ము అని అనేవారు.

(సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 197, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హుజూర్ (స) వారిని పలకరించుటకు ఎప్పుడు వెళ్ళిన కూడ హజ్రత్ ఉమర్ రజిను లేదా ఇతర అనుచరులును తోడుగా తీసుకవెళ్ళేవారు.

ముసల్మానుల సైన్యం శక్తి సామర్థ్యములను గూర్చి ఈ విధముగా గలదు. వరొక కథనము ప్రకారం ఈ యుద్ధంలో ముసల్మానుల వద్ద కేవలం 5 గుర్రాలు. కొందరి దృష్టిలో కేవలం 2 గుర్రాలు మాత్రమే ఉన్నాయి. ఒకటి హజ్రత్ మిఖ్దాద్ రజి వద్ద మరొకటి హజ్రత్ జుబైర్ రజి వద్ద. హజ్రత్ అలీ రజి ఉల్లేఖనం ప్రకారం బదర్ యుద్ధంలో హజ్రత్ మిఖ్దాద్ రజి కాకుండా మరెవరు కూడ గుర్రంపై స్వారి చేయలేదు. మొత్తానికి వివిధ కథనాల ప్రకారం గుర్రాల సంఖ్య అధికముగా 5గా పేర్కొనడం జరిగింది. ముసల్మానుల వద్ద 60 కవచాలున్నాయి. 70 నుండి 80 వరకు ఒంటెలు. వాటిపై వంతుల వారిగా అనుచరులు ప్రయాణం చేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి హజ్రత్ మర్సద్ బిన్ అబూ మర్సద్ రజిలు ఒకే ఒంటెపై వంతుల వారిగా ప్రయాణించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలి నడక నడిచే వంతు రాగానే హుజూర్ (స) ఇరువురు మిత్రులు ఇలా విన్నవించుకునేవారు. ఓ రసూలుల్లాహ్ (స)! మేము మీ వంతుగా నడిచి వస్తాము. మీరు ఒంటెపై ప్రయాణించండి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో మీరు నా కంటే బలవంతులు కారు. మీ ఇరువురి వలే నేను కూడ పుణ్య, ప్రతిఫలములను పొందవలెను. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 204-205, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) సీరతున్నబవియ్యతు లి ఇబ్నే కసీర్. పుట 249, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)(ఘజ్వాతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లంతాలీఫ్ అల్లామా అలీ బిన్ బుర్హానొద్దీన్ హల్బి, అనువాదం పుట 76, దారుల్ ఇషాఅత్ కరాచి. 2001)(దలాయిలున్నబువ్వతు లిల్ బెహఖీ సంపుటి 3, పుట 32 ప్రచురణ దారుల్ రియాన్ లిత్తరాసుల్ ఖాహిర 1988)

అనగా నాకు కూడ ఈ యుద్ధం, ఈ ప్రయాణం, ఈ ప్రాయసపు పుణ్య ఫలము, ప్రతిఫలములు కావలెయును.

అనుచరుల రజి కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక దుఆ చేశారు. ఆ దుఆను గూర్చి ఇలా గలదు. మార్గ మధ్యలో ఒక స్థావరం నుండి బయలు దేరునప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల కోసం దుఆ చేశారు. ఓ అల్లాహ్! వీరి కాలికి చెప్పులు లేవు. కావున వీరికి ఒంటెలను, గుర్రాలను అనుగ్రహించుము. వీరి శరీరాలు దుస్తువులు లేకుండా ఉన్నాయి. కావున వీరికి దుస్తువులను అనుగ్రహించుము. వీరి ఆకలి దప్పికలతో ఉన్నారు. కావున వీరి కడుపు నింపుము. వీరు పేదరికంలో ఉన్నారు. వీరిని సంపన్నులను చేయుము. కావున ఈ దుఆ ఆమోదించబడింది. బదర్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న తరుణంలో ఏ ఒక్కరు కూడ ప్రయాణ సాధనాలు లేకుండా లేరు. అందరి వద్ద ఒంటెలు గుర్రాలు ఉన్నాయి. కొందరి వద్ద రెండు రెండు ఒంటెలు ఉన్నాయి. అదే విధముగా అందరికి దుస్తువులు అందుబాటులోకి వచ్చాయి. ఆకలి దప్పికలు కలుగనంతగా భోజన సామాగ్రి ప్రోగైనది. అదే విధముగా యుద్ధ ఖైదీలను విడిచి పెట్టుటకు తగిన పరిహారంను సేకరించగా అందరు సంపన్నులైనారు.

(సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 204, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

కొందరు అనుచరులు మదీనాలోనే ఉన్నారు. మరికొందరు పిన్న వయస్సు వీరులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వెళ్ళమని ఆదేశించారు. ఈ క్రమంలోఈ విధముగా లిఖించబడింది. బదర్ వైపు బయలుదేరమని ప్రతి ఒక్కరికి తెల్పడం జరిగింది. కాని ఎక్కవగా ఏర్పాట్లు చేసుకోవడానికి సమయాన్ని ఇవ్వలేదు. ఈ విషయంను గూర్చియే ఒక కథనములో ఈ విధముగా గలదు. కొందరు మదీనాకు కొద్ది దూరంలో మా ఒంటెలు ఉన్నాయి వాటిని తెచ్చుకోవడానికి అనుమతిని ఇవ్వండి అని కోరగా అందుకు హుజూర్ (స) అనుమతించలేదు. కావున వారు మదీనాలోనే ఉండిపోయారు. లేదా ఒంటెలు లేకుండానే కాలి నడకన బయలు దేరినారు. ఇక్కడ లిఖించిబడింది. అందరికి తెలిసిన విషయం. అందరికి తెలిసిన కూడ కొన్ని నిబంధనలను విధించడం జరిగింది. ప్రజలు ఎక్కువ సంఖ్యలో రాకూడదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరికి కూడ ఎక్కువ ఏర్పాట్లు చేసుకోడానికి అనుమతించలేదు. మొత్తానికి మరల ఇలా లిఖించబడింది. అదే విధముగా కొందరు మహాత్ములకు కూడ ఏదో ఒక కారణంగా మదీనాలో ఉండుటకు అనుమతిని లభించింది. ఉదా॥ హజ్రత్ ఉస్మాన్ రజి వీరిని గూర్చి ముందే తెలిపాను. అదే విధముగా అబూ అమామ బిన్ సఅలబ తల్లి అనారోగ్యంగా ఉండడం వలన వారు యుద్ధానికి బయలు దేరినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నీ తల్లికి సేవ చేసుకొనుము అని ఆదేశించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ నుండి తిరిగి వచ్చే సరికి సఅలబ గారి తల్లి మృతి చెందినది. అందువలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధి వద్దకు వెళ్ళి దుఆ చేసి వచ్చారు. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి కూడ చాలా ఉత్సాహం కల్గిన అనుచరులు . వారు యుద్ధం కోసం ప్రజలకు తగిన ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో వారిని పాము కాటేసింది. ఫలితముగా వారు కూడ మదీనాలోనే ఉండిపోవలసి వచ్చింది. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్గ మధ్యలో ఒకచోట బస చేసిన తరువాత పిన్న వయస్సు గల వీరులను మదీనాకు తిరిగి వెళ్ళమని ఆదేశించారు. వారిలో ఉమైర్ బిన్ అబీ వఖాస్ రజి కూడ ఉన్నారు. వారు పిన్న వయస్సు వారిని వెనుకకు పంపుచున్న విషయం తెలియగానే ఏడ్వడం మొదలు పెట్టారు. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి యుద్ధంలో పాల్గొనుటకు అనుమతినిచ్చారు. అలా వారు యుద్ధంలో పాల్గొన్నారు. ఆపై వీరమరణం పొంది అమరులైనారు. తిరిగి పంపిన పిన్న వయస్సు వీరులలో ఉసామా బిన్ జైద్‌రజి, రాఫిఅ బిన్ ఖదీజ్, బరాఅ బిన్ ఆజిబ్, ఉసైయిద్ బిన్ జహీర్, జైద్ బిన్ అర్కమ్, మరియు జైద్ బిన్ సాబిత్‌లు ఉన్నారు.

(సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 202, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ః 2002) (అల్ బిదాయతు వ న్నిహాయతు భాగం 5, పుట 227, దారుల్ హిజర్ బెహ్‌రూత్ 1997) (దలాయిల్ న్నబువ్వతు లిల్ బెహ్‌హుఖీ, సంపుటి 3, పుట 68, ప్రచురణ దారుల్ ద్రియాన్ లిత్తరాసు ఖాహిర 1988)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు. " నేటి కాలంలో ప్రజలు ఇస్లాం మరియు విశ్వాసాన్ని కాపాడుకోవడం కోసం త్యాగాలు చేయమని కోరగా త్యాగాలు చేయకుండా కారణాలు వెదుకుతుంటారు. సమయం వచ్చినప్పుడు మాకు ఈ సమస్య ఉన్నది. ఆ ఆంటకం ఉన్నది అని అంటారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక శక్తి వలన ముసల్మానులలో త్యాగస్ఫూర్తి

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ఎంతగా ఉండేదనగా, పురుషులు, స్త్రీలు, యువకులే గాకుండా బాలబాలికలలో కూడ ఆ త్యాగస్ఫూర్తి స్పష్టముగా కనిపించేది. చివరికి బదర్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధానికి యోగ్యులైన వారిని ఎంపిక చేయమని అనుచరులను ఆదేశించారు. ఆ సమయంలో ఒక బాలుడిని గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఇతర అనుచరులు మరియు స్వయముగా ఆ అనుచరుడు కూడ ఈ విషయాన్ని తెల్పినారు. ఆ సమయంలో ఇతర అనుచరులతో పాటు ఈ అనుచరుడుకూడ ఇస్లాం కోసం తమ ప్రాణాలను అర్పించాలనే ఉత్సాహంతో వరుస క్రమంలో నిలబడ్డాడు. కాని ఎత్తు తక్కువగా ఉండడం వలన ఇతరుల కంటే చిన్నగా కనుబడుతుండెను. కావున బహుశా ఎంపిక కాలేక పోవచ్చునని ఆందోళన చెందిన కాలి వ్రేళ్ళపై నిలబడ్డాడు. అరికాలును పైకి లేపి నిలబడ్డాడు. తద్వారా చిన్నగా ఉన్నడానే విషయం తెలియకూడదని భావించాడు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 15 సంవత్సరాల కంటె తక్కువ వయస్సు ఉన్నవారిని కూడ తీసుకోకూడదని ఆదేశించారు. హుజూర్ (స) ఈ క్రమంలో ఎంపిక చేస్తూ ఆ బాలుడి వద్దకు చేరుకోని, ఇతడు బాలుడే కదా, ఇతనిని ఎవరు ఎంపిక చేశారు ఇతనిని పంపించండి అని ఆదేశించారు. ఒకవేళ ఈ ఘటన నేడు జరిగినచో ఆ బాలుడు సంతోషంతో ఎగిరి గంతులేసేవాడు. కాని ఆ బాలుడిని వారి నుండి వేరు చేయగా ఎంతగా ఏడ్చాడు అనగా అతని ఏడుపును చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ కరిగిపోయారు. సరే సరే అతనిని ఎంపిక చేయండి అని హుజూర్ (స) ఆదేశించారు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 17, పుట 265)

ఈ ప్రయాణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు అధికారిగా నియమించిన అనుచరుడిని గూర్చి ఈ విధముగా గలదు. " మదీనా నుండి బయలు దేరుతూ హుజూర్ (స) అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మే మక్తూమ్‌ను మదీనాకు అధికారిగా నియమించారు. కాని హుజూర్ (స) మదీనా నుండి 36 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి రూహా ప్రాంతానికి చేరుకున్న తరుణంలో బహుశా అబ్దుల్లాహ్ అంధుడు కావున మరోవైపు ఖురైష్‌ల సైన్యం కూడ వస్తున్నందున మదీనాలో ఏర్పాట్లు పటిష్టముగా ఉండాలనే ఉద్దేశంతో హుజూర్ (స) అబూ లుబాబ బిన్ ముంజిర్‌ను మదీనాకు అమీర్‌గా నియమిస్తూ తిరిగి మదీనాకు పంపారు. అదే విధముగా అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మే మక్తూమ్‌ను ఇమాముస్వలాత్‌గా నియమించినట్లు ఆదేశించారు. కాని నిర్వాహణ పరమైన బాధ్యతలు మాత్రం అబూ లుబాబయే చేపట్టును. మదీనాకు ముందు బాగమైన అనగా ఖుబా కొరకు హుజూర్ (స) ఆసిం బిన్ అద్ది రజిను అమీర్‌గా నియమించారు."

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 354)

ముసల్మానుల పతాకంను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానుల పతాకమును హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజికు అప్పగించారు. ఇది తెల్లటి రంగులో గలదు. ఆ పతాకమే గాకుండా రెండు నల్ల రంగులో కూడ పతాకాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఒకటి హజ్రత్ అలీ రజి వద్ద ఉన్నది. ఆ పతాకం పేరు అఖాబ్. ఆ పతాకమును హుజూర్ (స) హజ్రత్ ఆయిషా రజి గారి చున్నితో రూపొందించారు. రెండవ పతాకము అన్సారి అనుచరుడి వద్ద ఉండెను.

మరొక కథనము ప్రకారం ముసల్మానుల వద్ద 3 పతాకములు ఉన్నట్లు గలదు.

ముహాజిర్‌ల పతాకము హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వద్ద, ఖజ్‌రజ్ తెగవారి పతాకము. హజ్రత్ హబ్బాబ్ బిన్ ముంజిర్ రజి వద్ద, ఔస్ తెగవారి పతాకము హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ఉన్నది.

(సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 203, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హజ్రత్ ఖవ్వాస్ బిన్ ఖుబైర్ రజికూడ యుద్ధంలో పాల్గొన్నారు. కాని కొంత దూరం వెళ్ళిన తరువాత వారి కాలికి ఒక రాయి తగిలి కాలికి గాయమైంది. రక్తస్రావం కొనసాగింది. కావున వారు నడవడానికి కూడ ఇబ్బంది పడసాగారు. ఫలితముగా వారిని కూడ మదీనాకు పంపించడం జరిగింది. కాని యుద్ధం సంపదలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి కూడ భాగాన్ని ఇచ్చారు. కొంత మంది ఉలమాల దృష్ట్యా వారిని కూడ బదర్ అనుచరులలో ఒకరిగా పరిగణిస్తారు.

(సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 202, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) కాని సరైన కథనము మాత్రం వారి తిరిగి వచ్చారు అని తెల్పుచున్నది.

అన్యారాధుల సహాయంను తిరస్కరించు అంశంను గూర్చి ఈ విధముగా గలదు: మదీనాలో హబీబ్ బిన్ యసాఫ్ అనే పేరు గల ఒక బలవంతుడు మరియు చాలా వీరుడైన వ్యక్తి గలు. ఇతడు ఖజ్‌రజ్ తెగకు చెందిన వాడు. బదర్ యుద్ధం నాటికి ఇతడు ఇస్లాంను స్వీకరించలేదు. కాని ఇతడు కూడ తన తెగవారైన ఖజ్‌రజ్‌తో కలిసి యుద్ధానికి బయలు దేరినాడు. యుద్ధంలో విజయం సాధించినచో అతనికి కూడ యుద్ధ సంపద లభిస్తుందని భావించి వచ్చాడు. అతడు కూడ యుద్ధంలో పాల్గొంటున్నందుకు ముసల్మానులు కూడ చాలా సంతోషించారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మన ధర్మమును స్వీకరించిన వారే మనతో యుద్ధానికి బయలుదేరాలి అని ఆదేశించారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ (స) అతనినితో మేము అన్యారాధులతో సహాయంను తీసుకోము అని వినిపించి అతనిని వెనుకకు పంపించారు. హబీబ్ బిన్ యసాఫ్ రెండవ సారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని రెండవసారి కూడ తిరిగి పంపించారు. చివరికి మూడవ సారి కూడ అతడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాడు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో నీవు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించుతున్నావా? అని అడిగారు. అందుకు అతడు అవును అని సమాధానం ఇచ్చాడు. ఆ తరువాత అతడు ఇస్లాంను స్వీకరించాడు. ఆపై ఎంతో విరోచితముగా యుద్ధంలో పోరాడినాడు.

(సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 204, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

ఈ ప్రయాణంలోనే హజ్రత్ సఅద్ రజి జింకను వేటాడిన అంశం కూడ మన ముందుకు వస్తుంది. మార్గ మధ్యలో ఒక ప్రాంతానికి చేరుకొని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజితో ఇలా అన్నారు. ఓ సఅద్ ! ఆ జింకను చూడు! దానిని వేటాడుము. అని అన్నారు. మార్గ మధ్యలో వారికి జింక కనిపించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడ్డారు. ఆపై తమ గదమను హజ్రత్ సఅద్ రజి గారి రెండు భుజాలు మరియు రెండు చెవుల మధ్యలో పెట్టారు. బాణాన్ని సందించుము అని ఆదేశించారు. ఆపై ఓ అల్లాహ్! ఇతని గురిని సరిగా ఉండునట్లు చూడుము అని దుఆ చేశారు. ఆతరువాత సఅద్ బాణాన్ని సంధించారు. ఆ బాణము గురి తప్పలేదు. జింకకు తగిలింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు నవ్వారు. హజ్రత్ సఅద్ రజి పరుగెత్తుకుంటూ వెళ్ళి జింకను వేటాడి తీసుకవచ్చారు. ఇంకా జింకలో కొద్దిగా ప్రాణం ఉన్నది. కావున వెంటనే దానిని కోసి, దానిని ఎత్తుకొని తీసుకవచ్చారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో ఆ మాంసాన్ని అనుచరులలో పంచిపెట్టారు.

(సబీలుల్ హుదా వ ర్రిషాద్, భాగం 4, పుట 25, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణాన్ని కొనసాగించారు. సఫ్రా ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ప్రాంతం పచ్చదనంతో, ఖర్జూర చెట్లతో నిండి యున్నది. ఈ ప్రాంతం బదర్ మైదానం నుండి కొద్ది దూరంలోనే ఉన్నది. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూసుఫ్యాన్‌ను గూర్చి తెలుసుకోవడం కోసం ఇద్దరు అనుచరులను బదర్ వైపు పంపించారు. ఆపై స్వయముగా సైన్యాన్ని తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు కదిలారు. అలా జఫిరాన్ ప్రాంతానికి దాటుకుంటూ సఫ్రా ప్రాంతానికి సమీపంలోఉన్నటు వంటి మరోక ప్రాంతానికి చేరుకున్నారు.

(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 420, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) (ముఅజముల్ బల్దాన్, సంపుటి 3, పుట 468, పుట

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

7, దాఉల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ సుఫ్యాన్ గూర్చి తెలుసుకొని రమ్మని ఇద్దరు వ్యక్తులు పంపారు. వారు వెళ్ళుతూ వెళ్ళుతూ బదర్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ మంచి నీటి చెలిమ సమీపంలోని ఒక ఇసుక దిబ్బ వద్ద ఒంటెలను నిలిపారు. ఆ తరువాత వారి తోళ్ళ సంచిలో మంచినీటిని నింపుకున్నారు. ఆ క్రమంలో వారికి ఇద్దరు యువతుల అలికిడి వినిపించింది. వారు ఒకరినొకరు పట్టుకొని మంచి నీటి కోసం అటువైపుగానే వస్తున్నారు. వారిలో ఒకరు మరొకరితో వ్యాపార బృందం రెపు లేదా ఎల్లుండి వస్తుంది. నేను వారి వద్ద పని చేసి నీ అప్పును తీరుస్తాను అని అంటుంది. ఆ ఇద్దరు యువతులు కాకుండా అక్కడ మరొక వ్యక్తి కూడ ఉన్నాడు. ఆ వ్యక్తి కూడ వారితో నీవు నిజమే పలుకుతున్నావు అని అన్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన ఆ ఇద్దరు వ్యక్తులు తమ ఒంటెలపై కూర్చొని తిరిగి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని వారు విన్న విషయాలను గూర్చి వినిపించారు.

(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 422, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001) ఒక సైన్యం వస్తున్న విషయాన్ని గూర్చి తెలిపారు. ఈ సమాచారం ఆఁ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హుజూర్ (స) ఇంకా జాగ్రతగా ఉన్నారు. మిగిలిన వివరాలు ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించుతాను.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. ఒకరిది ప్రత్యక్ష జనాజ. వారి పేరు గౌ॥ షేక్ గులాం రహ్మానీ యు.కే గారిది. కొన్ని రోజుల క్రితం 92 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. షేక్ గులాం రహ్మాని గారు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హ్జ్రత్ షేక్ గులాం జీలాని అమృతసర్ గారి కుమారులు. పైగా చాలా కాలం వరకు కరాచి జమాఅత్ అమీర్‌గా ఉన్నటు వంటి గౌ॥ షేక్ రహ్మతుల్లాహ్ గారి అల్లుడు. వీరు చాలా కాలంగా కరాచి జమాఅత్‌కు అమీర్‌గా కొనసాగారు. గౌ॥ షేక్ గులాం రహ్మాని గారి తండ్రి 1902లో ఖాదియాన్‌కు చేరుకొని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలిసినారు. వెంటనే విశ్వసించారు. ఈ ముఖము అసత్యుని ముఖము కాదని వారు అన్నారు. గులాం రహ్మాని గారు 1958లో ఇంగ్లాండ్‌కు వచ్చారు. ఇక్కడికి వచ్చిన తరువాత ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రి పొందారు. ఆ తరువాత చాలా కాలం వరకు ఇక్కడి ఆసుపత్రిలో ఒక మెడికల్ రిసర్చు కౌన్సిల్‌లో పని చేశారు. చాలా సంవత్సరాల వరకు జాతీయ స్థాయి జనరల్ సెక్రటరిగా పనిచేశారు. అదే విధముగా 10 సంవత్సరాలకు పైబడి సౌత్ హాల్‌కు సదర్ జమాఅత్‌గా కూడ పని చేయు భాగ్యాన్ని పొందారు. సౌత్ హాల్ మిషన్ కోసం ప్రాంతీయ కౌన్సిల్ నుండి అనుమతి తీసుకోవడం కోసం చాలా ప్రయత్నించారు. అల్లాహ్ తాలా వారి ప్రయత్నాలకు ఉత్తమ ఫలితాలను అందించాడు. వారు ఒక ఇంటిలో మిషన్ హౌజ్‌ను ఏర్పాటు చేసినప్పుడు పొరుగింటి వారు కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. కౌన్సిల్ సభ్యులు పరిస్థితులను పరిశీలించి ఆ మిషన్ హౌజ్‌ను మూసివేయాలని ఆదేశించింది. కాని రహ్మాన్ గారు చాలా ప్రయత్నాలు చేసి మన జమాఅత్ సిద్ధాంతాలను గూర్చి కౌన్సిల్ సభ్యులకు వివరముగా తెలియజేశారు. ఫలితముగా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి విజయం లభించింది. జమాఅత్ పక్షంలో తీర్పు వచ్చింది. రహ్మాని గారు చాలా సంవత్సరాల వరకు సౌత్ హాల్ మిషన్ హౌజ్‌లోనే ఆదివారం తరగతులను తీసుకునేవారు. క్రొత్త తరాలకు చెందిన చాలా మందికి ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను గూర్చి పరిచయం చేశారు. 1996లో వారిని జాతీయ స్థాయి వసియ్యత్ సెక్రటరిగా నియమించడం జరిగింది. 2005లో నేను వసియ్యత్‌ను గూర్చి 50% చందా దారులు వసియ్యత్‌లో భాగస్వాములు కావాలని ప్రకటించినప్పుడు వారు చాలా కృషి చేస్తూ, ఇతరులను ప్రోత్సహిస్తూ వారు వసియ్యత్ శాఖను కంప్యూటరైజ్ చేశారు. అదే విధముగా దానిని కొనసాగించారు.

మృతులు నమాజ్ మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. మృదువుగా మాట్లాడేవారు. నెమ్మదస్తులు. తక్కువగా మాట్లాడేవారు. ప్రేమాభిమానాలతో కలిసి మెలసి ఉండేవారు. ఒక పుణ్యాత్ములు, సానుభూతి పరులు, స్వచ్ఛత కల్గిన మానవులు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలను కల్గి యుండేవారు. హజ్ చేయు భాగ్యాన్ని పొందారు. మృతులు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం వారి శ్రీమతి జమీల రహ్మానిగారే గాకుండా ఒక కుమారుడు ఖలిద్ రహ్మాన్, ఒక కుమార్తె ఆయిషా లు ఉన్నారు. వీరు అల్ ఇస్లాం వెబ్‌సైట్ చైర్మన్ డాక్టర్ నసీం రహ్మతుల్లాహ్ గారి బావగారు.

లయీఖ్ తాహిర్ మురబ్బి సిల్‌సిలా ఇలా వ్రాసారు. ప్రతి నెల మస్జిద్ ఫజల్‌కు వచ్చేవారు. పెద్ద మొత్తంలో చందాను చెల్లించి రసీదు తీసుకునేవారు. ఆ కాలంలో వారితో నాకు కేవలం ఈ మాత్రమే పరిచయం ఉండేది. కాని వారి ఉనికిపై వారి పుణ్య స్వభావ ప్రభావం ఉండేది. వివరాత్మకమైన పరిచయం వారితో 1990లో జరిగింది. ఆ రోజులలో సౌత్ హాల్ మురబ్బిగా నా నియామకం జరిగింది. ఆ సమయంలో వారు కూడ సౌత్ హాల్ జమాఅత్‌కు సదర్‌గా ఉన్నారు. మిషన్ హౌజ్‌ను తమ ఇంటిని చూసుకున్నట్లుగా జాగ్రతగా చూసుకునేవారు. ఎక్కువ సమయం మిషన్ హౌజ్‌లోనే గడిపేవారు. మిషన్ హౌజ్‌ను వారే శుభ్రం చేసేవారు. వారి కాలంలోనే మిషన్ హౌజ్‌ను విశాలం చేయడమైనది. చాలా గౌరవప్రదముగా ఉండేవారు. ప్రతి ఒక్కరిని, చిన్నలు, పెద్దలు అందరిని ప్రేమతో , ఆప్యాయతతో పలుకరించేవారు. జమాఅత్ రూపాయలను చాలా ఆచితూచి ఖర్చు చేసేవారు. నిస్వార్థ జీవులు. వారి సుగుణాలలో ఒక సుగుణంను గూర్చి ఇలా తెల్పడం జరిగింది. వారిలో చాలా ఎక్కువగా విధేయత కనిపించేది. ఖిలాఫత్‌తో అనుబంధం చాలా పటిష్టముగా ఉండేది. ఈ అనుబంధంలో చాలా ఉన్నత స్థాయిలో ఉండేవారు. చాలా తక్కువ మంది ఇలా ఉంటారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! వారిని కరుణించుగాకా!, వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా!.వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను అవలభించు, కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

రెండవది పరోక్ష జనాజ:రహ్మాని గారిది ప్రత్యక్ష జనాజ. జుమా తరువాత ఇన్షా అల్లాహ్ వీరి జనాజ చదివించుతాను. వీరితో పాటు మరికొన్ని పరోక్ష జనాజాలున్నాయి. పరోక్ష జనాజాలలో మొదటి తాహిర్ ఆగ్ ముహమ్మద్ గారిది. వీరు మహ్ది ఆబాద్ డోరి, బుకీనాఫాసూకు చెందినవారు. కొన్ని రోజుల క్రితం వీరు 44 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మిష్నరి ఇంచార్జ్ గారు ఇలా వ్రాసారు. వీరి తండ్రి గారి 1999లో బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు. కాని వీరు మాత్రం ఆ సమయంలో బైఅత్ చేయలేదు. 19 సంవత్సరాల వయస్సులో వీరి కాళ్ళకు ఏదో జబ్బుచేసింది. వాగాడోగో ప్రాంతానాకి వైద్యం కోసం వెళ్ళారు. తన అనారోగ్య కాలంలో ఓ అల్లాహ్! నాకు సన్మార్గమును చూపించమని వీరు చాలా దుఆలు చేశారు. ఒకవేళ అహ్మదియ్యత్ సత్యమైనదే అయినచో నాకు మార్గదర్శకం చేయుము. యుక్త వయస్సులో వీరు ధర్మమును గూర్చి తెలుసుకునే ప్రయత్నం చేశారు. అల్లాహ్ తాలాతో దుఆలు కూడ చేశారు. వైద్య కాలంలో అనేక కలల కారణంగా వారికి సంతృప్తి కల్గింది. తిరిగి రావడంతోనే బైఅత్ చేశారు. ఆ తరువాత వీరు జమాఅత్ కుట్టు మిషన్ సెంటర్ నుండి మిషన్ కుట్టడం నేర్చుకున్నారు. దానినే ఆధారం చేసుకొని జీవించ సాగారు. ఈ పండుగకు రజమాన్ పండుగకు బుకీనాఫాసూలో అమరులైన కుటుంబీకులకు బట్టలు కుట్టించవలసి ఉండెను. వారి బట్టలు కుట్టుటకు ఎవరు కూడ ముందుకు రాలేదు. అక్కడి మురబ్బి గారు (రానా ఫారూఖ్ గారు) వీరిని అడుగగా వీరు కుట్టుటకు సిద్ధమైనారు. భార్య భర్తలు ఇరువురు కలిసి 70 మందికి చెందిన దుస్తువులను పండుగ కంటే ముందే కుట్టించి పంపించారు. ముహమ్మద్ గారికి ప్రచారం చేయాలనే ఉత్సాహం అధికముగా ఉండేది. చాలా అర్థవంతమైన విధముగా సంభాషణలు చేసేవారు. నిజానికి వీరు చాలా తక్కువగానే చదువు కున్నారు. అయనా కూడ ఫ్రెంచ్ చాలా బాగా మాట్లాడేవారు.

క్యాన్సర్ వలన వారి కాళ్ళను మోకాళ్ళ వరకు తీసివేయడం జరిగింది. కొన్ని రోజుల క్రితం అనుకోకుండా మరల ఆ వ్యాధి దాడి చేసింది. కోసిన వేసిన కాలుకు వాపు వచ్చింది. దేశ పరిస్థితులు దుర్భరముగా ఉన్నాయి. అన్ని మార్గాలు మూసివేయబడ్డాయి. పెద్ద ఆసుపత్రి ఉన్నటు వంటి వాగాడోగో ప్రాంతానికి వెళ్ళలేక పోయారు. కావున అక్కడి ప్రాంతీయ ఆసుపత్రిలోనే కొన్ని రోజులు ఉన్నారు. ఆ తరువాత అక్కడే వారు మృతి చెందారు.

వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన నాటి నుండి చాలా ఉత్సాహంగా ప్రచారం చేసేవారు. ఎల్లప్పుడు ఏదో ఒక సందర్భాన్ని వెదికేవారు. స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేసిన తరువాత ఇమాం సాహెబ్ అల్ హాజ్ ఇబ్రాహీం బద్‌గా గారితో ఇందులో ప్రచార కార్యక్రమాలను రికార్డు చేసి పంపించండి అని అనేవారు. అలా వారు ప్రచారం చేసేవారు. దాని ఖర్చును కూడ వారే స్వయముగా భరించేవారు. వీరి జ్ఞాపకార్థం వీరి ఇద్దరు భార్యలు, 5 గురు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. అల్లాహ్ తాలా వీరందరికి సహనంను ఓర్పును ప్రసాదించుగాకా!. వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!. మృతుని స్థాయిని అంతస్థును పెంచుగాకా!.

తదుపరి ప్రస్తావన ఖ్వాజా దావూద్ అహ్మద్ గారిది. వీరు 25 మే తేదిన 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి కుమారుడు ఒకరు ఖ్వాజా ఫహద్ అహ్మద్ కీరి బాస్‌లో మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. వారు ఇలా తెలిపారు. మా వంశంలో అహ్మదియ్యత్ మా తాతగారైన ఖ్వాజా అబ్దుల్ లతీఫ్ గారి తండ్రి ఖ్వాజా అహ్మద్ దీన్ గారి ద్వారా వచ్చింది. తాతా గారిని వారి తాతా గారైన ఖాజ్వా గులాం ముహమ్మద్ గారు పెంచి పోషించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు కూడ

అహ్మదీయులే. మరల ఇలా తెలిపారు. మా తాతా గారు వారి తాతా(నానా) గారి సంరక్షణలో 1917లో సుమారు 11 సంవత్సరాల వయస్సులో బైఅత్ చేశారు. అలా వారు ఒక్కరే వారి సోదరులు, సోదరీమణులలో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. కెనడాలో చాలా సంవత్సరాల వరకు వారికి జమాఅత్ సేవ చేయు భాగ్యము లభించినది. ముందుగా పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో కూడ చాలా సంవత్సరాల వరకు జమాఅత్ సేవలందించారు. 1974 లో ఇస్లామాబాద్ ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహు స్సాలిస్ రహ్మ గారుపాకిస్తాన్ పార్లమెంట్ భవనంలోకి వచ్చినప్పుడు సేవ చేయు భాగ్యాన్ని కూడ పొందారు. ఈ కారణంగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మగారు వీరి పట్ల చాలా హర్షంను వ్యక్త పరిచారు. వృత్తి పరంగా వీరు సివిల్ ఇంజనీర్ అయినా కూడ ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమానంలను కల్గియుండేవారు. జమాఅత్ సేవలను చాలా ఉన్నతమైన విధానంలో పూర్తి చేయుటకు ఎల్లప్పుడు ప్రయత్నించేవారు. వీరు మృతి చెందిన సమయంలో కూడ ప్రాంతీయ సెంటర్‌లోనే ఉన్నారు. జమాఅత్ యొక్క మజ్లిస్ ఆమిలా సమావేశం జరుగుతుంది. ఇంటికి బయలు దేరుటకు కొంత సమయం ముందు చాతిలో ఏదో నొప్పిగా ఉన్నట్లు అనిపించింది. ఆ తరువాత కొన్ని క్షణాలలోనే తమ దైవ సన్నిధిలోకి చేరుకున్నారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం వారి భార్యతో పాటు 4 కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఒకరు జీవిత సమర్పితులు. కేరి బాస్‌లో మురబ్బిగా సేవలందిస్తున్నారు. ముబల్లిఘ్. అక్కడి జల్సా మరియు జమాఅత్ కార్యక్రమాల వలన కెనడాకు రాలేక పోయారు. తన తండ్రి జనాజలో కూడ పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా వారికి సహనంను, ఓర్పును ప్రసాదించుగాకా!. మృతుని స్థాయిని అంతస్థులను పెంచుగాకా!.

తదుపరి ప్రస్తావన గౌ॥ సయ్యద్ తన్వీర్ షా గారిది. వీరు కెనడాలోని స్కాటోన్‌కు చెందినవారు. కొన్ని రోజుల క్రితం వీరు పీరాగోయేలో మృతి చెందారు. అక్కడ వీరు వఖ్ఫే ఆరిజి కోసం వెళ్ళారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరికి కూడ ఒక్కడే కుమారుడు. పేరు సయ్యద్ రజా షా. వీరు మురబ్బి సిల్‌సిలాగా కొనసాగుచున్నారు. తన్వీర్ షా గారి తల్లి ఫరఖ్ ఖానం గారు తర్కిస్తాన్ నుండి తన సోదరుడైన హాజి జనూదుల్లాహ్ మరియు తల్లి గారితో కలిసి ఖాదియాన్‌కు బైఅత్ చేయడానికి వచ్చారు. వారి కుమారుడు ఇలా వ్రాసాడు. మా తాతా గారు సయ్యద్ బషీర్ షా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ సయ్యద్ అబ్దుసత్తార్ షా గారి కుమార్తె కుమారుడు. అలా వీరి అనుబంధం హజ్రత్ ఉమ్మే తాహిరి వరకు చేరుతుంది. మృతులు జమాఅత్ పట్ల చాలా విధేయత కల్గియుండేవారు. తన్వీర్ షా గారు ఎల్లప్పుడు జమాఅత్ సేవ కొరకు సిద్ధముగా ఉండేవారు. వారి కుమారుడు ఇలా వ్రాసారు. జమాఅత్ కార్యక్రమాలలో మమ్ములను తప్పకుండా తీసుకవెళ్ళేవారు. ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా స్కూల్‌కు సెలువు పెట్టించి జుమా నమాజ్‌కు తీసుకవెళ్ళేవారు. ఆర్థిక త్యాగాలకు చాలా ప్రాధాన్యతను ఇచ్చేవారు. తమ జీతంలో నుండి కొంత బాగాన్ని క్రమం తప్పకుండా చందాలుగా చెల్లించేవారు. కుటుంబ సభ్యులకు మరియు జమాఅత్ మిత్రులకు కూడ అలా చేయమని చెప్పేవారు. ప్రచారం ఎంతో ఉత్సాహంగా చేసేవారు. మనం జమాఅత్ ప్రచారంను మంచిగా ఎలా చేయాలి? అనే అంశంను గూర్చి పదే పదే చెప్పేవారు. పేరాగోయిలో కూడ వారి సమక్షంలో రెండు బైఅత్‌లు జరిగిన విషయాన్ని వారు చాలా సంతోషంగా చెప్పేవారు. వారిలో పొదుపు కూడ చాలా ఎక్కువగా ఉండేది. ఎన్నడు కూడ సంపద కావాలని కోరుకోలేదు. దానిపై ఆకాంక్షయే లేకుండెను. అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించిన దానికి ఎల్లప్పుడు కృతజ్ఞతలు తెలిపేవారు. వారికి అల్లాహ్ తాలాపై చాలా నమ్మకం ఉండేది. అవసరాలన్నింటిని అల్లాహ్ తాలా తీర్చుతాడు అని భావించేవారు. ఏదేని సమస్య వచ్చినచో దుఆలు చేయండి, అల్లాహ్ తాలా సరిచేస్తాడు అని తెలిపేవారు. అల్లాహ్ తాలాయే సమస్యలను దూరం చేసేవాడు. వారి కుమారుడు ఇలా తెలిపారు. ఒక మురబ్బిగా నీ బాధ్యతలను అర్థం చేసుకోని స్వచ్ఛతతో ఆ బాధ్యతలను నెరవేర్చుము అని అనేవారు. వారి శ్రీమతి ఇలా వ్రాసారు. 39 సంవత్సరాల పాటు మాతో ఉన్నారు. నేను వారిలో ఎలాంటి లోపాన్ని చూడలేదు. వర్తమాన ఖలీఫాతో చాలా ప్రేమాభిమానంతో, వినయ విధేయతతో ఉండేవారు. పిల్లలకు కూడ అలాగే ఉండాలని నేర్పించేవారు. సిరాతే ముస్తఖీమ్‌పై స్వయముగా వారు కూడ నడిచేవారు, పిల్లలను కూడ నడిపించేవారు. మరల ఇలా తెలిపారు. మా జీవితంలో ఎన్నడు కూడ ఎవరిని గూర్చి చెడుగా చెప్పేవారు కాదు. అత్తింటి వారి బంధువులను కూడ చాలా మర్యాదగా చూసుకునేవారు. మరల ఇలా తెలిపారు. నాతల్లికి నా అవసరం వచ్చినప్పుడు ఎంతో సంతోషంగా వారు నన్ను మా పుట్టింటికి పంపించేవారు. పీరాగేయోకు చెందిన మురబ్బి అబ్దున్నూర్ గారు ఇలా తెలిపారు. కెనడాలో వారికి వివిధ శాఖలలో సేవలందించు భాగ్యము లభించింది. అయినా కూడ వారు ఎన్నడు కూడ ఎలాంటి అహం గాని గర్వంను గాని చూపలేదు. వారిలో జమాఅత్ సేవ చేయాలనే ఉత్సాహం చాలా ఎక్కువగా ఉండేది. ఎక్కడికి వెళ్ళిన కూడ వారు చాలా గొప్పగా, ఉన్నతముగా తన బాధ్యతగా భావించి ఎంతో ఇష్టముగా జమాఅత్ సేవలు అందించేవారు. మరల ఇలా తెలిపారు. వారి వ్యక్తిత్వం పేరాగోయే జమాఅత్ యొక్క యువకులపై చాలా ప్రభావాన్ని చూపింది. వారికి సహనం, కరుణా, ఆతిథ్య మర్యాదలను నేర్పించింది.

రేజాయినా సదర్ జమాఅత్ హబీబుర్రహ్మాన్ గారు ఇలా తెలిపారు. జమాఅత్‌కు చెందిన చాలా స్వచ్ఛత గల సేవకులు. ముఖములోఎల్లప్పుడు చిరునవ్వు కనిపించేది. నేను ఎన్నడు వారిలో కోపాన్ని చూడలేదు. చాలా మృదువుగా, సున్నితముగా ప్రేమతో ఇతర సేవకులతో కలిసి పని చేసేవారు. సేవ చేయునప్పుడు ఎలాంటి అలసటను ప్రదర్శించేవారు కాదు. ఎల్లప్పుడు తన అల్లాహ్ యొక్క ప్రీతిని పొందాలనే ఉత్సాహం వారిలో ఉండేది అనట్లుగా కనిపించేది. ఖిలాఫత్ పట్ల చాలా ఉన్నతమైన ప్రేమ ఉండేది. పేరాగోయేకు చెందిన ఒక నూతన అహ్మదీయుడు ఇల్యాస్‌అల్విరా గారు ఇలా తెలిపారు. నాకువారు చాలా తక్కువ సమయంగా తెలుసు. వారు నా కోసం నా మిత్రుల కోసం ఈ ఇస్లాం మార్గంలో క్రొత్తవారమైన మా అందరి కోసం ఒక గొప్ప ఆస్థిని వదిలి వెళ్ళారు. వారి ద్వారా మేము సహనాన్ని నేర్చుకున్నాము. మేము ఎల్లప్పుడు ఇతరులకు సహాయకులుగా, కరుణించు వారిగా, మంచివారిగా మారుటను నేర్చుకున్నాము. ఎవరికైన ఏదైన నేర్పించుటకు మాట్లాడడం తప్పనిసరి కాదు. నిజం చెప్పాలంటే ఆచరణాత్మకముగా నడుచుకున్నచో ప్రజలు వారికే వారే నేర్చుకుంటారు. ఫలితముగా ప్రచారం కూడ జరుగుతుంది. అల్లాహ్ తాలా మృతిన్ని మన్నించుగాకా!, కరుణించుగాకా!. వారి పిల్లలకు సహానంను, ఓర్పును అందించుగాకా!, వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యాన్ని వారి పిల్లలకు అందించుగాకా!.

తదుపరి ప్రస్తావన రానా ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ గారిది. వీరు మురబ్బి సిల్‌సిలా. వీరు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వీరు రానా అతాఉల్లాహ్ ఖాన్ గారి కుమారులు. ఏప్రిల్ మాసం చివరిలో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాతగారైన రానా అల్లాహ్ దీన్ గారి ద్వారా చేరుకున్నది. రానా అల్లాహ్‌దీన్ గారు 1931లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి చేతిపై బైఅత్ చేశారు. బైఅత్ తరువాత వారు తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఈ వ్యతిరేకత వలన వారి కొందరు బంధువులు అహ్మదియ్యత్‌ను వీడినారు. కాని వీరు మాత్రం అహ్మదియ్యత్‌పై స్థిరముగా ఉన్నారు. మరియు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేస్తూనే ఉన్నారు. రానా జఫరుల్లాహ్ గారు 1987లో జామిలో ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత నుండి నిరంతరం 36 సంవత్సరాల వరకు వారికి సేవ చేయు భాగ్యం లభించింది. వీరు చాలా కాలం వివిధ ప్రాంతాలలో ఒక ముబల్లిఘ్‌గా సేవలందిస్తూనే ఉన్నారు.

సయ్యద్ నేమతుల్లాహ్ షా అఫ్గాని గారు. ప్రస్తుతం వీరు ఘానాలో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. పేషావర్‌లోని అ చీని పాయాన్‌లో మేము అఫ్గానిస్తాన్ నుండి వలస వచ్చి ఉన్న రోజులలో రానా గారు అక్కడే మురబ్బిగా ఉండేవారు. ఇది 1999-2000 నాటి విషయం. చాలా సాధారణ తత్వం. విధేయత, పేదతత్వంగల వారు. చాలా కష్టపడేవారు, ప్రేమించేవారు. స్వచ్ఛత గలవారు. అఫ్గానిస్తాన్ జమాఅత్‌పై ఈ మురబ్బిగారి ఉపకారం ఎంతోఅధికముగా ఉన్నది. అఫ్గానిస్తాన్‌కు చెందిన మురబ్బిలం మేము ముగ్గురం. మా ముగ్గురుని కూడ అల్లాహ్ తాలా వారి ద్వారనే ముబల్లిఘ్‌గా తయారు చేసినాడు.

పేదల పట్ల చాలా సానుభూతి కల్గియుండేవారు. పేదలకు సహాయం చేసేవారు. వారి శ్రీమతి ఇలా తెల్పినది. వారి మరణ వార్త విని చాల మంది పురుషులు, స్త్రీలు వారిని చూడడానికి వచ్చారు. వారిలో అధికులు మాలో ఎవరికి తెలియదు. మురబ్బి గారు మా ఖర్చులకు తగిన ఏర్పాట్లు చేసేవారు. వారు తమ బంధువుల నుండి, స్థోమత గల వారి నుండి సహాయం తీసుకొని ఈ పేదవారికి సహాయం చేసేవారు. కావున వారి మరణం తరువాత తామ పరిస్థితి ఏమిటి? అని చింతించారు. వారి అల్లుడు కూడ మురబ్బియే. వారు ఇలా తెలిపారు. రానా ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ వంటి వ్యక్తులు చాలా తక్కువగా ఉంటారు. నిస్వార్థ జీవులు. మరల ఇలా తెలిపారు. నేను వారిలో ఎలాంటి అహంను, గర్వాన్ని చూడలేదు. క్షమించడంలో ముందుండేవారు. ఇతరుల తప్పు చేసిన కూడ ముందుగా వీరే సర్దుకపోయేవారు. చాలా ప్రేమగా వ్యవహరించేవారు. ఎల్లప్పుడు ఇతరులకు సహాయంను అందించేవారు. వారి జ్ఞాపకార్థం వారి తల్లి మరియు వారి భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉ న్నారు. అల్లాహ్ తాలా మృతుని స్థాయిని పెంచుగాకా!, మృతుని పట్ల కరుణా, క్షమా గుణంతో వ్యవహరించుగాకా!, వారి పిల్లలకు వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్.

ఒక అద్వితీయుడైన దైవం ఉన్నడాని విశ్వసించనంత వరకు నిజమైన శాంతియుత వాతవరణం ఏర్పడదు.

అల్లాహ్ తాలాయే శాంతిని స్థాపన చేయును అనే అభిమతాన్ని కేవలం ఇస్లాం మాత్రమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార ప్రవేశపెట్టుతుంది.

వ్యక్తిగత, కుటుంబపరమైన, వంశపరమైన, జాతి పరమైన, దేశపరమైన ప్రాధాన్యతనలను అధిగమించినప్పుడే నిజమైన శాంతి స్థాపన సాధ్యమవుతుంది. మానవుడు తనపై ఒక అద్వితీయుడైన దేవుడు ఉన్నాడు, అతడు కేవలం నా ఒక్కరి కోసమే కాకుండా ప్రపంచీకులందరి కోసం శాంతియుత వాతవరణాన్ని ఆకాంక్షిస్తున్నాడనే విషయాన్ని అర్థం చేసుకున్నప్పుడే అట్టి ప్రాధాన్యతలను అధిగమించు స్థితికి మానవుడు చేరుకోగలడు.

అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ కరీంను అవతరింపజేసి మానవజాతిపై ఎనలేని ఉపకారం చేశాడు. ఒకవేళ మానవుడు వాటి నుండి ప్రయోజనాలను పొందకుండా తమను నాశనం చేయునట్టి స్వార్ధ ప్రయోజనాలకు బానిసలైనచో అంతకు మించిన దురదృష్టం మరే ముంటుంది?.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్పూర్తిగా అనుసరించడం వలన మానవుడు అల్లాహ్ తాలాను నిజముగా ప్రేమించు స్థాయికి చేరుకుంటాడు. ఈ నిజమైన ప్రేమాభిమానాలతో కూడిన మానవుని ప్రతి పలుకు, ఆచరణ అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లుగా చేస్తుంది.

మనం మన ఇహ పర లోకాలను చక్కదిద్దుకోవాలని భావించుకున్నచో ముందుగా మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన అల్లాహ్ తాలా యొక్క ఈ గ్రంథాన్ని మన ముందుంచుకోవాలి.

21 ఆగష్టు 2022 న జల్సా సాలాన జర్మని ముగింపు సమావేశమును ఉద్దేశించి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ చేసిన ప్రసంగాన్ని హుజూర్ అన్వర్ గారి అనుమతితో ప్రశ్నోత్తరాల రూపంలో అందించడం జరుగుతుంది.

ప్రశ్న: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా తమ ప్రసంగం ప్రారంభంలో కోవిడ్ మహమ్మారి తరువాత ప్రపంచాన్ని భయంకరమైన స్థితికి తీసుకువచ్చిన ఏ సమస్యను గూర్చి ప్రస్తావించారు.?

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ముందుగా కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఇబ్బందులకు గురి చేసింది. ఇప్పుడు ఆ మహమ్మారి పూర్తిగా తగ్గకముందే నేడు ప్రపంచంలో యుద్ధాల వాతవరణం నెలకొంటున్నది. ఈ వాతవరణం ప్రపంచాన్ని ఒక భయంకరమైన స్థితికి తీసుకవచ్చింది. ప్రపంచపు ఏ దేశం కూడ ఈ భయంకరమైన వినాశనం నుండి బయటపడుతున్నట్లుగా ఎక్కడ కనిపించడం లేదు.

ప్రశ్న: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యూరప్ మరియు ఆసియా భూభాగాలను గూర్చి ఎలాంటి భవిష్యవాణి చేశారు?.

సమాధానం: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యురప్ మరియు ఆసియా భూభాగాలను గూర్చి ఇలా భవిష్యవాణి చేశారు. "ఓ యూరప్! నీవు కూడ శాంతియుతంగా లేవు. ఓ ఆసియా! నీవు కూడ సురక్షితముగా లేవు.ఓ దీవులలో జీవించు ప్రజలారా! ఏ కల్పిత దేవుడు కూడ మీకు ఎలాంటి సహాయంను అందించలేడు. నగరాలు కుప్పకూలిపోవడాన్ని నేను చూస్తున్నాను. జనసాంద్ర ప్రాంతాలను పడుబడిన ప్రాంతాలుగా చూస్తున్నాను."

ప్రశ్న: నిజమైన శాంతియుత వాతవరణం ఎప్పుడు నెలకొంటుంది?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. ఒక అద్వితీయుడైన దైవం ఉన్నడాని విశ్వసించనంత వరకు నిజమైన శాంతియుత వాతవరణం ఏర్పడదు. మరల ఇలా తెలిపారు. ప్రజల మనస్సులలో నిజమైన సోదరభావం ఏర్పడనంత వరకు నిజమైన శాంతియుత వాతవరణం ఏర్పడదు. నిజమైన సోదరభావాలు ఏకేశ్వరుడైన అల్లాహ్ ను విశ్వసించకుండా ఏర్పడవు.

ప్రశ్న: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ నిజమైన శాంతియుత వాతవరణాన్ని ఏర్పాటు చేయుటకు ఏలాంటి సూచనలు ఇచ్చారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. " వ్యక్తిగత, కుటుంబపరమైన, వంశపరమైన, జాతి పరమైన, దేశపరమైన ప్రాధాన్యతనలను అధిగమించినప్పుడే నిజమైన శాంతి స్థాపన సాధ్యమవుతుంది. మానవుడు తనపై ఒక అద్వితీయుడైన దేవుడు ఉన్నాడు, అతడు కేవలం నా ఒక్కరి కోసమే కాకుండా ప్రపంచీకులందరి కోసం శాంతియుత వాతవరణాన్ని ఆకాంక్షిస్తున్నాడనే విషయాన్ని అర్థం చేసుకున్నప్పుడే అట్టి ప్రాధాన్యతలను అధిగమించు స్థితికి మానవుడు చేరుకోగలడు. "

ప్రశ్న: అల్లాహ్‌తాలాయే శాంతిని స్థాపన చేయును అనే అభిమతాన్ని ఎవరు ప్రవేశపెట్టుచునన్నారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: అల్లాహ్ తాలాయే శాంతిని స్థాపన చేయును అనే అభిమతాన్ని కేవలం ఇస్లాం మాత్రమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార ప్రవేశపెట్టుతుంది.

ప్రశ్న: దురదృష్టవంతులమని మనం ఎప్పుడు అనబడుతాము?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ కరీంను అవతరింపజేసి మానవజాతిపై ఎనలేని ఉపకారం చేశాడు. ఒకవేళ మానవుడు వాటి నుండి ప్రయోజనాలను పొందకుండా తమను నాశనం చేయునట్టి స్వార్ధ ప్రయోజనాలకు బానిసలైనచో అంతకు మించిన దురదృష్టం మరే ముంటుంది?.

ప్రశ్న: ప్రస్తుతం నెలకొన్ని ప్రాపంచిక పరిస్థితుల నుండి మానవుడు ఏ విధముగా కాపాడుకోగలడు?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు.

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***


**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**

**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**

**CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN**
**CONTACT NO:98884 45694 (SABIR AHMAD)**

"ఇలాంటి పరిస్థితులలో ఏదైన ఆశాజనకమైన నమ్మకం ఉన్నచో, అభయపు పూచికత్తు ఉన్నచో అది కేవలం ఒకే ఒక మహోన్నత స్వరూపం. ఏకేశ్వరుదైన అల్లాహ్‌యే ఆ స్వరూపానికి శాంతి, సామరస్యతలతో కూడిన బోధనలను ఇచ్చి ఈ ప్రపంచంలో అవతరింపజేశాడు. వారే శాంతి చక్రవర్తులు. మానవులందరిలో వారే అల్లాహ్ తాలాకు అధికముగా ప్రియమైనవారు. వారిపైనే అల్లాహ్ తాలా యొక్క చివరి మరియు సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మగ్రంథంను అవతరింపజేశాడు. ఆ బోధనలు ప్రేమానురాగాలతో కూడినవి. వారు తమకు అల్లాహ్ తాలాతో ఉన్న అనుబంధం వలన తమపై అవతరించబడిన బోధనలను ప్రపంచంలో వ్యాపింప జేయుటకు, ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడుటకు చింతిస్తూ, అందుకోసం తీవ్రముగా బాధపడసాగారు. ఈ క్రమంలో తమ జీవితాన్నే నాశనం చేసుకోవడానికి సిద్ధపడ్డారు. ఎంతగా తమను అంకితం చేసుకున్నారనగా, ఎంతగా బాధపడ్డారనగా, ఎంతగా ఏడుస్తూ అల్లాహ్ తాలా తో దుఆలు చేశారనగా చివరికి ఆ స్థితిని చూసి అల్లాహ్ తాలాయే ల అల్లక బాఖిఉన్ నఫ్‌సక అల్లా యకూనూ మోయినీన్ (షుఅరా:4) అనగా వారు విశ్వసించడం లేదని నీవు నీ ప్రాణాలను అర్పించుటకు సిద్ధపడ్డావా?.

ప్రశ్న: యుద్ధాలు నెలకొన్నచో ఎలాంటి పరిస్థితులు ఏర్పడుతాయి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. కొన్ని చోట్ల విశ్లేషకులు కూడ అంగీకరించు విషయమేమనగా యుద్ధాల వలన ఎంతటి వినాశనం చోటు చేసుకుంటుందనగా ఒక అంచనా ప్రకారం యుద్ధం జరుగుతున్నప్పుడు మరియు జరిగిన తరువాత రెండు సంవత్సరాల వరకు పరమాణు బాంబులను ఉపయోగించడం వలన ప్రపంచపు 66% జనాబా పూర్తిగా ఈ ప్రపంచం నుండి కనుమరుగు అవుతుంది.

ప్రశ్న: యూరప్ మరియు పశ్చిమ ఆఫ్రీకా ప్రజలు ఏ ఆలోచనలో మునిగి యున్నారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. యూరప్ మరియు పశ్చిమ దేశాలు మరియు అభివృద్ధి చెందిన దేశాలు ఆలోచిస్తున్నదేమనగా, యుద్ధ వాతవరణం నెలకొన్న ప్రాంతాలు, విపత్తులు ఏర్పడుచున్న ప్రాంతాలు, దేశాలు, వినాశనం అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్న దేశాలు అవన్నియు మా ప్రాంతాల నుండి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. కావున మేము సురక్షితముగానే ఉంటాము అని ఆలోచిస్తున్నాయి.

ప్రశ్న: అభివృద్ధి చెందిన దేశాలు యుద్ధాలను విస్తరింపజేయుటకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాయి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అభివృద్ధి చెందిన దేశాలు ఆయా దేశాలకు తమ ఆయుధాలను విక్రయిస్తున్నారు. తద్వారా వారి ఆయుధాలు అమ్ముడుపోతాయి. వారు చనిపోతే చనిపోనివ్వు మనకు వచ్చే నష్టం ఏమిటి? అని ఆలోచిస్తున్నాయి.

ప్రశ్న: తమ ప్రయోజనాల కోసం అభివృద్ధి చెందిన దేశాలు ఆయుధాలను విక్రయిస్తూ ఏ విషయాన్ని మర్చిపోతున్నాయి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. ఈ పరిస్థితులు వారిపై కూడ వస్తాయి అనే విషయాన్ని వారు మర్చిపోతున్నారు. వారు తమ అభివృద్ధిని చూసుకోవడం వలన వారి తెలివి తేటలు తెల్లారిపోతున్నాయి. చూపు మందగిస్తుంది. నేడు ప్రపంచం మొత్తం చూస్తుంది. ఏ విషయంలో భయపడ్డారో ఆ భయమే నిజమైనది. యూరప్‌లో కూడ యుద్ధ వాతవరణం నెలకొన్నది.

ప్రశ్న: ఒకవేళ మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపట్ల స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు ఉన్నచో మనం ఏమి చేయాలి?.

సమాధాన: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల స్వచ్ఛమైన అభిమానం ఉన్నచో మనం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను అనుసరించాలి. వాటిని ప్రపంచంలో విస్తరింపజేయాలి. నేడు ప్రపంచంలో శాంతి సామరస్యతలను పెంపొందించుటకు ఇదొక్కటే మార్గం అని ప్రపంచీకులకు తెలియజేయాలి. మరియు శాంతి సామరస్యతలతో కూడిన బోధనలను బోధించు మహోన్నతునితో ముడిపడి ఉండాలి. అలా ఇహపరలోకాలలో తమ సురక్షిత జీవనానికి సమాగ్రిని ఏర్పర్చుకోవాలి.

ప్రశ్న: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మానవజాతి పట్ల ఎంతటి చింతన ఉన్నది?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంగారికి మానవ జాతి పట్ల ఉన్నే చింతన ను గూర్చి, బాధను గూర్చి , ఆవేదనను గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో ల అల్లక బాఖిఉన్ నఫ్‌సక అల్లా యకూను మోమినీన్ (అష్షురాఅ: 4) అనగా వారు విశ్వసించడం లేదని నీవు నీ ప్రాణాలను నాశనం చేసుకుంటావా?.

ప్రశ్న: యూక్రేయిన్ వలన ఎలాంటి పరిస్థితులు ఏర్పడుచున్నాయి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: యూక్రేయిన్ వలన రష్యా మరియు నాటో దేశాలు పోటిపడుతున్నాయి. చివరికి విజయం ఎవరిని వరిస్తుంది? ఇరు దేశాలకు ఎంతటి నష్టం వాటిల్లబోతుంది? అనే విషయం అల్లాహ్ తాలాకే తెలుసు. కాని ఒక ఖచ్చితమైన విషయమేమనగా ఆ యుద్ధ ఫలితాలు మాత్రం చాలా భయంకరముగా ఉంటాయి. ఒకవేళ ఇప్పటికి కన్నులు తెరుచుకోక పోతే ఒక భయంకరమైన వినాశనాన్ని చూడవలసి వస్తుంది.

ప్రశ్న: కొందరు విశ్లేషకులు ఈ యుద్ధాలను గూర్చి ఎలాంటి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. కొన్ని చోట్ల కొంత మంది విశ్లేషకులుఈ యుద్ధాలను గూర్చి తమ అభిప్రాయాలను ఈ విధముగా వ్యక్త పరుస్తున్నారు. అనగా యుద్ధాల వలన ఏర్పడునట్టి వినాశనం ఎంత భయంకరముగా ఉంటుందనగా ఒక అంచనా ప్రకారం యుద్ధ సమయంలో మరియు యుద్ధం జరిగిన తరువాత రెండు సంవత్సరాల వరకు కూడ ఈ పరమాణు బాంబులను ఉపయోగించడం వలన ఒక అంచనా ప్రకారం 66% జనాబా కనుమరుగు అవుతుంది ఎవరి ఊహగానాలకు అందనంత వినాశనం ఏర్పడుతుంది. ఒక సాధారణ మానవుడు ఈ వినాశనాన్ని అంచన కూడ వేయలేడు.

ప్రశ్న: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ కరీం ను ఎందుకు విశ్వసించాలి?.

సమాధానం: హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. నేడు ఆకాశం క్రింద కేవలం ఒకే ఒక ప్రవక్త ఉన్నాడు మరియు ఒకే ఒక దైవ గ్రంథము ఉన్నది. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ప్రవక్తలందరికంటే గొప్పవారు. సందేశహరులందరిలో సంపూర్ణులు, పరిపూర్ణులు. ప్రవక్తలందరికి నాయకులు. మానవ జాతికే శ్రేష్ఠులు. ఈ మహోన్నతుడిని అనుసరించడం వలన అల్లాహ్ తాలాను పొందవచ్చును. అంధాకారపు పరదాలు దూరమైపోతాయి. ఈలోకంలోనే నిజమైన మోక్షపు సంకేతాలు కనినిస్తుంటాయి. స్వచ్ఛమైన సంపూర్ణమైన మార్గదర్శకాలతో కూడిన, ప్రభావశీలత కల్గిన ఖుర్ఆన్ షరీఫ్ ద్వారా సత్యబోధనలు, విజ్ఞతలు లభిస్తాయి. మానవ కల్మషాల నుండి మనస్సు పవిత్రమవుతుంది. మానవుడు మూర్ఖత్వం, నిర్లక్ష్యం మరియు అనుమానపు పరదాల నుండి బయటికి వచ్చి ఖచ్చితమైన విశ్వాసం అనే స్థాయికి చేరుకుంటాడు.

ప్రశ్న: మనం ఎప్పుడు విద్య విజ్ఞానంల నుండి సరైన అవగాహనను పెంపొందించు కోగలము?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: నిజమైన దైవారాధకులే నిజమైన శాంతికాములు అవుతారు. ఒకవేళ ముసల్మానులు ఈ విషయాన్ని వాస్తవ రూపంలో అర్థం చేసుకున్నట్లైయితే, అందుకు అనుగుణముగా నడుచుకున్నట్లైయితే, ప్రపంచంలో నిజమైన శాంతి, సామరస్యతలు స్థాపించు వారు వీరే అవుతారు. కాని మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఇందుకోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య దాసుడితో తప్పకుండా ముడిపడి ఉండవలసి ఉంటుంది. అప్పుడే విద్యవిజ్ఞానంల సరైన అవగాహన కల్గుతుంది.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

ప్రశ్న: నిజమైన శాంతి భద్రతలను నెలకొల్పుటకు ముఖ్యముగా ఏమి కావాలి?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. ప్రతి అహ్మదీయుడు ప్రపంచంలో నిజమైన శాంతి భద్రతలను నెలకొల్పడం కోసం ఏకేశ్వరుడైన అల్లాహ్‌పై ఖచ్చితమైన విశ్వాసాన్ని ఏర్పర్చుకోవాలి. అల్లాహ్ యొక్క ప్రేమాభిమానాలను తమ మనస్సులో పదిల పర్చుకోవాలి. మరెలాంటి ప్రేమ ఆ స్థానానికి చేరుకోకూడదు. అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవడానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన బోధనలు అనగా ఖుర్‌ఆన్ కరీంను తమ జీవితంలో భాగంగా మల్చుకోవాలి. మన ప్రామాణికం ఎప్పుడు ఈ స్థాయికి చేరుకుంటుందో అనగా ఖుర్‌ఆన్ కరీం యొక్క ప్రతి ఆదేశాన్ని మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ప్రవచనాన్ని, ఆచరణను మన జీవిత భాగంగా మలుచుకున్నప్పుడే మనం ప్రపంచానికి సరైన విధానంలో ఇస్లాం యొక్క నిజమైన సందేశాన్ని అందించగలము. వారికి నిజమైన శాంతి భద్రతలను కల్పించు విధానంను కేవలం బోధనలతోనే కాకుండా స్వయముగా ఆచరణాత్మకముగా చూపించగలము. ఈ విధానమే ప్రపంచంలో నిజమైన శాంతి భద్రతలను స్థాపించుటకు అనువైన మార్గం.

ప్రశ్న: జల్సాలో పాల్గొన్న స్త్రీ పురుషుల సంఖ్య ఎంత?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: జల్సాలో పాల్గొన్నవారి మొత్తం సంఖ్య 19, 720. ఇందులో మహిళలు 9,482 కాగా, 10, 300ల మంది పురుషులు పాల్గొన్నారు. వీరే గాకుండా ఇతర మాధ్యమాల ద్వారా జల్సా కార్యక్రమాలను తిలకించువారు సంఖ్య విన్నవారి సంఖ్యను చూసినచో వారి సంఖ్య కూడ 40,000లకు పైబడి యున్నది.

ప్రశ్న: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్పూర్తిగా అనుసరించడం వలన మానవుడు ఏ స్థాయికి చేరుకుంటాడు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్పూర్తిగా అనుసరించడం వలన మానవుడు అల్లాహ్ తాలాను నిజముగా ప్రేమించు స్థాయికి చేరుకుంటాడు. ఈ నిజమైన ప్రేమాభిమానాలతో కూడిన మానవుని ప్రతి పలుకు, ఆచరణ అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లుగా చేస్తుంది.

ప్రశ్న: ఒకరిపై నిజమైన ప్రేమాభిమానాలు ఏర్పడినప్పుడు వారి స్థితి ఎలా మారుతుంది?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తెలిపారు. ఒకరితో ప్రేమ ఏర్పడినప్పుడు అతని ప్రతి ఆచరణ, ప్రతి వాక్యమునకు అనుగుణముగా నడుచుకోనుటకు ఆ మానవుడు ప్రయత్నిస్తాడు. అతని ప్రతి మాటను వినడానికి , అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి ప్రయత్నిస్తాడు.

ప్రశ్న: ప్రసంగం చివరిలో హుజూర్ అన్వర్ జమాఅత్ సభ్యులను ఏమే దుఆలు చేయాలని సూచించారు?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. దుఆలో అందరు జల్సాలో పాల్గొన్నవారందరికి జల్సా శుభములను అనుగ్రహించమని, ప్రతి ఒక్కరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆల వారసులుగా చేయమని, త్వరగా ప్రపంచంలో శాంతిని స్థాపించమని తద్వార మనం విశ్వత స్థాయిలో మన జల్సాలను నిర్వహించుకొనుటకు, అంతే వైభవంగా అన్ని రకాల చింతనల నుండి విముక్తిని పొంది జల్సాను నిర్వహించుకొనుటకు అవకాశాన్ని కల్పించమని దుఆలు చేయండి. అదే విధముగా ఈ జల్సాలు మన ఆధ్యాత్మిక మరియు విజ్ఞాన దాహాన్ని తీర్చు అవకాశాన్ని కల్పించుగాకా!. మరియు వాస్తవానికి కూడతమ జీవితాలను ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా అలవర్చుకొను భాగ్యాన్ని కల్పించుగాకా!. అల్లాహ్ తలాలా ప్రేమానురాగాలను పొందువారము అవుదుము గాకా! అల్లాహ్ తాలా ఇందుకు మనకు అనుగ్రహాన్ని కల్పించుగాకా!.

ప్రశ్న: మనకు ఎప్పుడు అల్లాహ్ తాలా ప్రీతి లభిస్తుంది?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు: ఈ విధానంను మనం ఎల్లప్పుడు మనం ముందు ఉంచుకుంటూ ఈ విధముగా ఆలోచించాలి. అనగా ఒకవేళ మనం కేవలం మన కోసం, మన జాతి ప్రజల కోసం, మన దేశ ప్రజల కోసం మాత్రమే సుఖ శాంతులను కోరుకున్నట్లైతే ఇలాంటి స్థితిలో మనకు ఎన్నడు అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు లభించవు. అతని ప్రీతి ఎన్నడు మనకు దక్కదు. కాని మనం ప్రతి పని అల్లాహ్ తాలా ప్రీతి కొరకే చేయాలనే భావనలను కల్గియున్నప్పుడు మాత్రమే నిజమైన సుఖ శాంతులు నెలకొంటాయి. లేనిచో ఎన్నడు నెలకొనలేవు.

ప్రశ్న: ప్రపంచంలో నేడు జరుగుతున్న యుద్ధాలకు గల కారణాలు ఏమిటి?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపారు. ప్రపంచంలో నేడు జరుగుతున్న యుద్ధాలకు , తగాదలు, అల్లరులకు గల కారణం మానవుని ఉద్దేశాలు సరిగా లేక పోవడమే.

ప్రశ్న: ఎవరి ద్వారా మనం అల్లాహ్‌తాలా అనుగ్రహాన్ని మరియు అతని అనుసరణను పొందగలము?.

సమాధానం: హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఆం హజ్రత్ం సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేసిన బోధనలలో ఇలా తెలిపాడు. అనగా ఖద్ జాఅకుం మ్మినల్లాహి నూరున్ వ్వ కితాబున్ మ్ముబీయిన్ యహదీ బిహి ల్లాహు మనిత్తబఅ రిజ్వానహు సుబులస్సలామి (మాయిదా: 16-17) అనగా నిశ్చయముగా మీ వద్దకు అల్లాహ్ నుండి ఒక తేజస్సు వచ్చింది. మరియు ఒక ప్రకాశవంతమైన గ్రంథము అవతరించింది. అల్లాహ్ తాలా వాటి ద్వారా ఎవరైతే అతని అనుగ్రహమును ఆశించుతారో వారికి సురక్షితమైన మార్గముల వైపు మార్గదర్శకం చేయును.

ప్రశ్న: మనం ఎప్పుడు మన ఇహ పరలోకాలను సరిచేసుకోగలము?.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: ఒకవేళ మనం మన ఇహ పర లోకాలను చక్కదిద్దుకోవాలని భావించుకున్నచో ముందుగా మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన అల్లాహ్ తాలా యొక్క ఈ గ్రంథాన్ని మన ముందుంచుకోవాలి. యహది బిహి మనిత్తబ రిజ్వానహు సుబులస్సలామి అనగా ఈ ప్రకాశవంతమైన గ్రంథాన్ని ఎల్లప్పుడు నీ ముందుంచుకొనుము. ఈ ప్రకాశవంతమైన గ్రంథపు మార్గదర్శకాలను చదువుము. వాటిని మరియు పాటించుము. అప్పుడే శాంతియుత మార్గములపై నడుచువారిగా మారుతారు.

---

(12వ పేజీ తరువాత)

నా ఆలోచనల పట్ల నేను సిగ్గుతో తల దించుకున్నాను. చాలా అధికముగా ప్రాయశ్చిత్తం చేసుకున్నాను. మీరు అడిగిన డబ్బును అప్పుగా కాకుండా కృతజ్ఞత పూర్వకముగా జమాఅత్‌కు అందించాలని నేను ఆ సమయంలోనే నిశ్చయించుకున్నాను. ఈ విషయంను తెల్పుచూ వారు నిబంధనలతో కూడిన పత్రంను చింపివేసిరి. ఆ సమయంలోనే ఒక లక్ష ఫౌండ్ల చెక్‌ను జమాఅత్‌కు అందించడం జరిగింది. ఆపై ఈ విషయాన్ని కేవలం ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (ర) గారికి తప్ప నా జీవితంలో మరెవ్వరికి తెలియకూడదని వేడుకొనిరి. త్యాగం, అంకితం, స్వచ్ఛతలలో ఎంతో ఉత్తమ నిదర్శనంను స్థాపించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులలో ధన త్యాగం చేయు స్ఫూర్తి ఎంతగా అలవర్చుకున్నదనగా, అవి నూతన ఉదాహరణలను కూడ నెలకొల్పడం జరిగింది. అమితమైన త్యాగస్ఫూర్తి గల ఒక చిన్న ఉదాహరణను మీ ముందు ప్రస్తావించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుడు సాయిన్ దీవాన్ షా గారు (ర) తాను పదే పదే ఖాదియాన్ వచ్చుటకు గల కారణాన్ని వివరిస్తూ ఇలా తెల్పిరి: “నేను పేదవాడిని, చందా చెల్లించు స్తోమత లేదు. అందుకే నా తలపై గల చందా హక్కును తీర్చుకొనుటకు ఖాదియాన్ అతిథి గృహంలో ఉన్న మంచాలకు అల్లికలు చేయుటకు నేనే ఖాదియాన్ వస్తుంటాను. ”

**(అస్‌హాబ్ అహ్మద్ సంపుటి 13, పుట 9)**

ధనము ఉన్నప్పుడు కోరికలను, అవసరాలను త్యజించి దైవ మార్గంలో ఖర్చు చేయడమనేది నిశ్చయముగా ధైర్యంతో కూడిన పని. ఘనమైన పుణ్యఫలముకు అర్హున్ని చేయును. కాని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ దైవమార్గంలో ఖర్చు చేయడం, ఆపై తనవద్ద నున్నందతయు సమర్పించడం నిశ్చయముగా సహనం, త్యాగానికి అతి పెద్ద ప్రతీక. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక అనుచరుడి ఘటనను మీకు తెలిపెదను. వారినే కలిసే అదృష్టం ఈ ధీనుడికి లభించింది. హజ్రత్ బాబ్ ఫకీర్ అలి (ర) గారు అమృతసర్‌లో ఉండేవారు. హుజూర్ గారి నుండి చందా సేకరించువారు వచ్చిరి. నగదు రూపంలో ధనం ఇంట్లో లేకుండెను. ఆ సమయంలో వారి వద్ద సుమారు అరకిలో పిండి ఉన్నది. వారు ఆ పిండినే చందాగా చెల్లించిరి. ఆ రాత్రి వారు, వారి కుటుంబ సభ్యులు అందరు ఆకలితోనే నిద్రించిరి.

**(అల్ ఫజల్ 18 జనవరి, 1977)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 20 JUL 2023 Issue No. 29.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**ఆర్థిక త్యాగం... (గత సంచిక తరువాత భాగం)**

**నేటి కాలములో అట్టి ఉదాహరణలు:-**

నేటి ఈ చివరి యుగంలో అది కూడ హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ, స్వచ్ఛమైన అభిమానం గల దాసుని శుభప్రదమైన యుగంగా చెప్పుకోబడుచున్న ఈ యుగంలో, అల్లాహ్ తాలా మనకు జన్మనిచ్చిన ఈ యుగములో, కొన్ని లక్షల మంది ఈ యుగం కోసం ఎదురు చూస్తు ప్రాణాలు విడిచిన ఈ యుగమును చూసు భాగ్యమును మనము పొందినాము. హజ్రత్ మసీహ్ ఉజ్జమాన్, ఈ యుగపు మహ్దీ అనుచరులు కూడ ఇస్లాం మొదటి శకపు అనుచరుల అడుగు జాడలో నడుస్తూ ఎంతటి అంకిత భావాన్ని చూపినారనగా, వారి ప్రియతమ నాయకుడు వారి జీవితములోనే వారికి ఈ శభవార్తను అందించిరి.

**ముభారక్ వో జో అబ్ ఈమాన్ లాయా,**

**సహాబాసే మిలా జబ్ ముజ్ కో పాయా.**

అనగా నేటి కాలములో విశ్వాసమును తీసుకవచ్చిన వారు ఎంతో అదృష్టవంతులు. వారు నన్ను పొందడం వలన అనచరుల స్థాయికి చేరుకొనిరి.

ఈ అనుచరుల మరియు వారి అనుయాయుల జీవన కాలము ఎంతో దూరమునకు చెందినది కాదు. ఆ అదృష్టవంతులలో కొందరిని చూసే భాగ్యము కూడ మనలో కొందరికి దక్కి ఉంటుంది. మరి కొందరు అనుయాయులు నేటికి మన మధ్యలోనే ఉన్నారు. వారు కూడ అనుచరుల వలే తమ జీవనంను మలచుకొనిరి. ఇస్లాం అంకిత భావం గల వీరు, ఆపై త్యాగపు మైదానంలో ఎలాంటి త్యాగాలను చేసి కాంతి ప్రదమైన స్థానాన్ని నిర్మించారో చూద్దం రండి!.

దైవ మార్గములో ఖర్చు చేయడం ఒక గొప్ప విషయం. కాని అలా చేసి చూపుతూ అమితమైన అంకిత భావములో, త్యాగములో పోటి పడుచూ ముందు వరసలో నిలువాలనే కుతుహలంతో త్యాగాలు చేయడం వారి త్యాగానికి మెరుపులు దిద్దినట్లు అవుతుంది. ఇది పూర్తిగా ఆరంభకాలపు ఘటన. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఒక ప్రకటనను ప్రచురింప జేయుటకు 60 రూపాయలు కావలసి వచ్చెను. వారు (అ) హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ (ర) కపూర్తల గారితో అవసరాన్ని తెలియజేస్తూ ఇంత త్వరలో ఈ అవసరాన్ని పూర్తి చేయు శక్తి మీ కపూర్తల జమాఅత్‌కు ఉన్నదా? అని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ మున్షి (ర) గారు ఉన్నదని సమాధానం ఇచ్చి, వెంటనే తమ ఇంటికి వెళ్ళి తమ శ్రీమతి అనుమతితో ఆమె బంగారు ఆభరణమును విక్రయించి ఆదేశించిన డబ్బును వారు (ర) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సేవలో అందించిరి. కొన్ని రోజుల తరువాత మున్షి అరోడే ఖాన్ (ర) గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలుసుకొనుటకు ఖాదియాన్ వచ్చిరి. ఆ సమయంలో మీరు అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం చేసినందకు మీ జమాఅత్ సభ్యులందరికి కృతజ్ఞతలు అని హుజూర్ (అ) వారికి తెల్పిరి. తద్వారా మున్షి జఫర్ అహ్మద్ గారు ఇంత వరకు ఈ విషయాన్ని జమాఅత్ సభ్యులకు తెలియపర్చలేదనే రహస్యం బహిర్గతమైనది. ఎంతటి అంకిత భావం, ఎంతటి స్వచ్ఛత ఈ సంఘటనలో మనకు కనిపిస్తుంది.

ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. హజ్రత్ మున్షి ఆరోడే ఖాన్ (ర) గారికి దైవ మార్గములో ఖర్చు చేయు ఇంతటి అరుదైన అవకాశమును కొల్పోయేటట్లు చేసినందుకు చాలా కాలం వరకు హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ ఖాన్ (ర) గారిని ఈర్ష్యించుకోసాగిరి. పుణ్యమంతయు ఒక్కడే పొందినాడు, అందులో మమ్ము ఎందుకు భాగసామ్ములను చేయలేదు అనునది వారి ఈర్ష్యకు కారణం.

**(అస్సహాబే అహ్మద్ సంపుటి 6, పుట 72)**

హజ్రత్ అబూబకర్ మరియు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అనుహుమాల కథనములను మీరు ఇప్పుడే (గత సంచికలో) చదివినారు. ఆ కథనాలతో నేటి ఈ కాలములో హజ్రత్ మియాఁ షాది ఖాన్ గారు గుర్తుకు వస్తున్నారు. వీరు సయాల్కోట్‌లో వంటచెరుకు అమ్ముకొని జీవనం గడిపేవారు. ఎంతో పటిష్ట విశ్వాసులు. నిరుపేద అయినను, విశాల హృదయం గలవారు. వీరి అంకిత భావం ఎలా ఉండెననగా, ఒకసారి వారు తమ ఇంటి సామానులను విక్రయించి, ముందుగా 150 రూపాయలను ఆ తరువాత 200 ల రూపాయలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిదికి పంపించిరి. ఆ కాలము దృష్ట్యా ఇది ఎంతో గొప్ప త్యాగం. ఒక సమావేశంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంతోషంను వ్యక్త పరుస్తూ వారిని గూర్చి ఇలా తెల్పిరి. మియాఁ షాది ఖాన్ తన సర్వస్వంను అర్పించెను. “ వాస్తవానికి వారు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అనుహ్ చేసిన త్యాగాన్ని చేసి చూపిరి.”

**(మజ్‌మూఅ ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 315).**

మరల అల్లాహ్ తాలా ఆ అభిమానికి ఏ విధముగా అనుగ్రహించాడో చూడండి. వారు పరమపదించిన తరువాత బహిష్తి మఖ్బరాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమాధికి కొన్ని గజాల దూరంలోనే వారిని సమాధి చేసిరి. ఆ తరువాత నాలుగోడల పవిత్ర స్థలంలో వారి సమాధి కూడ చేర్చబడింది.

దైవమార్గములో ఖర్చు చేయు భాగ్యం మానవునికి దేవునిపై నమ్మకం ఏర్పడినప్పుడే కల్గుతుంది. ఈ విషయంలో హజ్రత్ సూఫి అహ్మద్ జాన్ (ర) లుధియాన్వి గారి ఆదర్శవంతమైన ఉదాహరణను గుర్తుంచుకోవలెను. వారి పుత్రరత్నం హజ్రత్ సాహెబ్జాదా పీర్ ఇఫ్తికార్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి: మా ఇంట్లో ఎలాంటి ఖర్చు ఉండేది కాదు. మా తండ్రిగారు మా తల్లిగారిని ఇలా ప్రశ్నించిరి. పిండి ఉన్నదా? లేదని సమాధానం వచ్చినది. డబ్బులు ఉన్నవా? లేవని సమాధానం వచ్చింది. వంట చెరుకు ఉన్నదా? అందుకు కూడ పై సమాధానమే వచ్చింది. జేబులో చేయిపెట్టి చూడగా రెండు రూపాయలు దొరికినవి, మరల ఇట్లనిరి. వీటితో ఇన్ని అవసరాలు పూర్తికావు. కావున నేను ఈ రెండు రూపాయలతో వ్యాపారం చేయుదునని చెప్పి, ఆ రెండు రూపాయలను ఒక పేదవానికి ఇచ్చి, తాను నమాజ్ సల్పుటకు మస్జిద్‌కు వెళ్ళిరి. దారిలో అల్లాహ్ తాలా 10 రూపాయలు వారికి పంపెను. తిరిగి వచ్చి ఇట్లనిరి: తీసుకో నేను వ్యాపారం చేసాను. ఇప్పుడు సరుకులన్నింటిని తీసుకరమ్ము. దైవ మార్గములో ఖర్చు చేయడం వలన ధనంలో తరుగుదల ఏర్పడదు, వృద్ధి చెందును. **(ఇనఆమాతే ఖుదావంద్ కరీం పుట 221-222, రచయిత, హజ్రత్ సాహెబ్జాదా పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ (ర) లుధ్యాన్వి గారు)**

ధర్మ మార్గములో ధన త్యాగము చేయు ఒక అద్భుత, వైభవోపేతమైన ఉదాహరణను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుడు హజ్రత్ చౌధ్రి ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ (ర) గారిది గలదు. లండన్ మిషన్ హౌస్‌లో 60 దశాబ్ద కాలంలో ఒక ప్రణాళికను రూపొందించడం జరిగింది. జమాఅత్ అహ్మదియ్య బ్రిటన్ యొక్క కేంద్రంలో ఉన్నటువంటి రెండు పురాతన కట్టడాలను కూలగొట్టివాటిలో ఒక పెద్ద ప్రాగంణమును, కార్యలయములను, రెండు పెద్ద నివాస స్థావరాలను, ఒక చిన్న నివాస స్థావరమును నిర్మించాలని నిర్ణయించిరి. ఆ నిర్మాణంనకు కావలసిన డబ్బు ఒక లక్ష పౌండ్ ఆ సమయంలో జమాఅత్ వద్ద లేకుండెను. జమాఅత్ అవసరం కోసం బ్యాంక్‌లో ఋణం తీసుకోవడం కూడ జమాఅత్ నిబంధనలకు విరుద్ధం.

ఎంత ఆలోచించిన, ఎలాంటి నిర్ణయాలు తీసుకుందామనుకున్నా ఎలాంటి మార్గము కనబడడం లేదు. చివరికి చౌధ్రి గారితో మీరు ఇంత మొత్తంను సమకూర్చగలరా? తరువాత కాలంలో కొద్ది కొద్దిగా చెల్లించెదమని విన్నవించుకోగా, అందుకు వారు సమ్మతం తెల్పిరి. పవిత్ర ఖుర్ఆన్ బోధనల అనుసారం ఈ ప్రక్రియ కోసం ఒక నిబంధనను ఏర్పాటు చేయడం జరిగింది. చౌధ్రి గారు జమాఅత్ అవసరాల కోసం ఒక లక్ష పౌండ్‌లను చెల్లించెదరు. జమాఅత్ బాధ్యతగా ఒక నిర్ణయిత సమయంలో ఆ ధనమును తిరిగి ఇచ్చివేయును అనునది ఆ నిబంధన సారాంశం. ఒక రోజు సాయంత్రం వ్రాయించబడిన నిబంధనను చౌధ్రి గారి ఇవ్వడం జరిగింది. అందుకు చౌధ్రి గారు నేను నిబంధనలను క్షుణ్ణముగా చదివిన తరువాత సంతకం చేసి ఉదయం ఇచ్చెదనని వారికి తెల్పిరి.

మరుసటి రోజు ఉదయం చౌధ్రి గారు ఇలా తెల్పిరి. నేను ఈ విషయంపై ఎంతో ఆలోచించగా, ఎంతో విశ్వాసంతో పరిశీలించగా, నా మనస్సు నాతో ఓ జఫరుల్లాహ్ ఖాన్ ! నేడు నీవు ఉన్న ఈ స్థాయి జమాఅత్ అహ్మదియ్య పెట్టిన భిక్ష, నీవు సాదించినందతయు కేవలం ఈ జమాఅత్ శుభముల ప్రతిఫలమే. అలాంటి ఈ ఉపకార జమాఅత్‌కే నీవు ధనమును అప్పుగా ఇస్తున్నావా? అన్ని క్షోభించింది. ఈ విషయంలో నా మనస్సు నన్ను హీనుడిని చేసింది. (11వ పేజీలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz